

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## జగన్ కుట్రలపై 'సిట్' వేయాలి

- స్థానిక ఎన్నికల్లో మితిమీరిన అరాచకాలు
- అంతర్రాష్ట్ర ముఠాలకు తీసిపోని రీతిలో నేరాలు
- ఎమ్మెల్సీ వర్ల రామయ్య

6




### దాడులు... పిటిషన్లు... లిటిగెంట్లు...

# ఇదే గొడ్డలి పార్టీ నైజం

- అదే హింస...అవే అబద్ధాలు...అవే అరాచకాలు
- వైసీపీ పాలనలో చేసిన దారుణాలు మరిచిపోయారా?
- ప్రజలను భయభ్రాంతులు చేసి ఏకగ్రీవాలు చేసుకున్నారు
- స్వేచ్ఛగా నామినేషన్లు వేస్తూనే వ్యవస్థలను తప్పుపడుతున్నారు
- నేం రాజకీయాలతో ఫ్యాక్షనిజం, నక్సలిజం తరహా సమస్యలు
- దాడులు చేస్తుంటే రాష్ట్రాన్ని రాక్షసులకు వదిలేయాలా?
- ఎన్నికలే కాదు...మేనకోడలు పెళ్లికి సైతం అడ్డుపడుతున్నాడు
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి విలువలే కాదు...బంధాలూ లేవు
- నేరాలు, రౌడీయిజం చేసే వారిని ప్రజలు హర్షించరు
- జగన్‌రెడ్డి లాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి రాష్ట్రానికే ప్రమాదం
- ఆ పార్టీ హింసా రాజకీయాలపై ప్రజల్లోనూ చర్చ జరగాలి
- రాష్ట్ర ప్రతిష్ఠ దిగజార్చాలని చూస్తే ఏమాత్రం సహించబోం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలను వివరిస్తూ శనివారం క్యాంప్ కార్యాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిం చారు. గొడ్డలి పార్టీ ఘాతుకాలను, అకృత్యాలను వీడియోలు ప్రదర్శించి ఎండగట్టారు. అదే హింస, అవే అబద్ధాలు, అవే అరాచకాలు పేరుతో బుక్‌లెట్ విడుదల చేశారు. జగన్‌లాంటి వ్యక్తులను ఎంచుకోవటం వల్ల సమాజానికి భద్రత ఉంటుందా అనేది ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల జరక్కూడదన్నదే వైసీపీ సింగిల్ అజెండా..అందుకే బరితెగించి హింసాత్మక ఘటనలకు తెగబడుతోంది..వారి అరాచ కాలను చూస్తూ వదిలివేయలేం..రాష్ట్ర ప్రతిష్ఠ దిగజార్చాలని చూస్తే ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఎవరు మంచి చేశారో వారికి మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు.

2,3

## తుపాను హెచ్చరికలపై అప్రమత్తం

3




- లోతట్టు కాలనీ ప్రజలకు హెచ్చరికలు
- మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

## ఏపీలో నాలుగు పురపాలికలకు ముగిసిన నామినేషన్ల గడువు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు నామినేషన్ల స్వీకరణ గడువు శనివారంతో ముగిసిం ది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏపీ ఎన్నికల సంఘం అదనంగా ఇచ్చిన 48 గంటల గడువు పూర్తయింది. దీంతో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని వార్డులకు నామి నేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. ఎన్నికల్లో పోటీ చేయాలను కునే అభ్యర్థులకు అదనపు సమయం కల్పించడంతో ఆయా స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు అవకాశం లభించింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 18 వార్డులకు, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో 11 వార్డులకు, అలాగే రాజంపేట మున్సిపాలిటీలో 11 వార్డులకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. మైదుకూరు మున్సిపాలిటీలోనూ అన్ని వార్డులకు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు ఇచ్చిన అదనపు గడువు పూర్తవడంతో ఎన్నికల ప్రక్రియ తదుపరి దశకు చేరుకుంది.



## హోంమంత్రి అమిత్‌షా, రైల్వేమంత్రితో సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీ: ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సమావేశం అయ్యారు. ఏపీ అభివృద్ధికి సహకారం, రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. దాదాపు అరగంట పాటు ఈ సమావేశం కొన సాగింది. సీఎం చంద్రబాబుతో ముఖ్యమంత్రి అధికారిక నివాసం వన్ జనపథ్‌లో కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు మాట్లాడారు. సమావేశం ముగిసిన అనంతరం వన్ జనపథ్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి బిష్ణోయ్ నివాసంలో వివాహానికి హాజరయ్యారు. రాత్రికి ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస చేయను న్నారు. ఆదివారం ఉదయం 11:30లకు విజయవాడకు ఆయన చేరుకోనున్నారు.












- అభివృద్ధి-సంక్షేమం-సామాజిక న్యాయం
- సుపరిపాలనకి చిరునామా చంద్రన్న ప్రభుత్వం
- 2024-27 బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి సుమారు రూ.1.37 లక్షల కోట్ల కేటాయింపు
- 34 శాతం పైగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు
- ఎస్సీల సంక్షేమం కోసం రూ.40,925 కోట్లు
- ఎస్టీల సంక్షేమం కోసం రూ.24,908 కోట్లు
- మైనార్టీల సంక్షేమానికి 16,147 కోట్లు
- స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు 10 మున్సిపల్ చైర్మన్లు, మహిళలకు 60 శాతం పైగా మేయర్, చైర్మన్ స్థానాలు

5

### నాడు 2021... నేడు 2026

## అదే హింస...అవే అరాచకాలు

- స్థానిక ఎన్నికల్లో గొడ్డలి పార్టీ నేరాలు-ఘోరాలు
- నేడు ప్రజాస్వామ్యం కూలిపోతోందని జగన్‌రెడ్డి అబద్ధాలు వల్లెవేస్తూ మొసలికన్నీరు
- అప్పుడు ఏకగ్రీవాలు ప్రజాభిమానమా... ఇప్పుడు జరిగితే ప్రజాస్వామ్య విధ్వంసమా?
- అప్పుడు పోటీ లేకపోవడం నాయకత్వ బలం... ఇప్పుడు పోటీ లేకపోవడం ప్రభుత్వ దౌర్జన్యమా?
- ఏకగ్రీవాలపై సుద్ధపూస మాటలు హాస్యాస్పదం
- విధ్వంసం సృష్టించి ప్రజలను మభ్యపెట్టి నమ్మించాలనే భ్రమలోనే ఆయన ఉన్నారు
- హింసాకాండతో ఎన్నికలు ఆపాలనే కుట్రలు

4



## దాడులు... పిటిషన్లు...లిటిగెంట్లు...

# ఇదే గొడ్డలిపార్టీ నైజం

- మీరు అధికారంలో ఉండగా అరాచకాలు మరిచిపోయారా?
- ప్రజలను భయభ్రాంతులు చేసి ఏకగ్రీవాలు చేసుకున్నారు
- స్వేచ్ఛగా నామినేషన్లు వేస్తూనే వ్యవస్థలను తప్పుపడుతున్నారు
- నేం రాజకీయాలతో ఫ్యాక్షనిజం, నక్సలిజం తరహా సమస్యలు
- దాడులు చేస్తుంటే రాష్ట్రాన్ని రాక్షసులకు వదిలేయాలా?
- ఎన్నికలే కాదు...మేనకోడలు పెళ్లికి సైతం అడ్డుపడుతున్నాడు
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి విలువలే కాదు...బంధాలూ లేవు
- నేరాలు, రౌడీయిజం చేసే వారిని ప్రజలు హర్షించరు
- ఆ పార్టీ హింసా రాజకీయాలపై ప్రజల్లోనూ చర్చ జరగాలి
- రాష్ట్ర ప్రతిష్ఠ దిగజార్చాలని చూస్తే ఏమాత్రం సహించబోం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అదే హింస, అవే అబద్ధాలు, అరాచకాలు బుక్‌లెట్ విడుదల




అమరావతి(చైతన్యరథం): జగన్ అన్ని విధాలా ఫెయిల్యూర్ వ్యక్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ చేసిన అరాచకాలను వివరిస్తూ శనివారం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లలో గొడ్డలి పార్టీ ఘాతుకాలను, అకృ త్యాలను వీడియోలు ప్రదర్శించి ఏకరువు పెట్టారు. అదే హింస, అవే అబద్ధాలు, అవే అరాచకాలు పేరుతో బుక్‌లెట్ విడుదల చేశా రు. ఇదే క్రమంలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడి నైజాన్ని వివరించారు. సీఎంగా, పార్టీ నాయకుడిగా, విద్యార్థిగా, కొడుకుగా, అన్నగా, ఓ పౌరుడిగా ఇలా అన్నిట్లోనూ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు విఫలం అయ్యాడు. కనీసం పౌరుడిగానూ ఆలోచన చేసే శక్తి అతనికి లేకుండా పోయింది. ఇలాంటి వ్యక్తులను ఎంచుకోవటం వల్ల సమాజానికి భద్రత వస్తుందా అనేది ప్రజలు ఆలోచన చేయాలి. ఎవరికి నేర చరిత్ర ఉందో ప్రజలు అర్థం చేసుకుని వ్యవహరించా లి. ప్రజాహితం కోసం కూటమి రాజ్యాంగబద్ధంగా పని చేస్తుంది. అందరి చరిత్ర తెరిచిన పుస్తకమే. ఎవరు మంచి చేశారో వారికి మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు.

### తొలిరోజు నుంచి అరాచకాలు

రాష్ట్రంలో వైసీపీ నేరమయ రాజకీయాలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిరోజు నుంచి అడ్డంకులు సృష్టించే ప్రయ త్నం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దౌర్జన్యాలకు పాల్పడ్డారు. గొడ్డలి పార్టీకి చెందిన ఓ ఎంపీ వాహనంతో ఎన్డీఏ కార్యకర్తలను తొక్కించారు. ఆ కారులో మద్యం బాటిళ్లు మారణా యుధాలు ఉన్నాయి. పుంగనూరు, రాయచోటి, కనిగిరి, దర్శి, కడప తంబళ్లపల్లె, తిరుపతి ఇలా వేర్వేరు ప్రాంతాల్లో అరాచకం సృష్టించారు. రాష్ట్రం తగులబడి పోయినా ఫర్వాలేదని... తమ అజెండా నెగ్గాలనే ఆలోచనతోనే వైసీపీ ఇదంతా చేసింది. పంజాబ్ రాష్ట్రం నుంచి కిరాయి ముఠాలను తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేశారు. కనిగిరిలో నామినేషన్ కేంద్రంలోకి వైసీపీ కార్యకర్తలు దూసుకెళ్లారు. తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై దాడి చేశా రు. హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వైసీపీ విధానంపై ప్రజల్లో చర్చ జరగాలని పేర్కొన్నారు.

### హింస చేస్తోంది వాళ్లే...పిటిషనర్లూ వాళ్లే...

ఎస్ఈసీ నిబంధనల ప్రకారమే కూటమి పార్టీలు వ్యవహరి స్తున్నాయి. కానీ దీనికి విరుద్ధంగా వైసీపీ వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీయాలనే ఫేక్ ప్రచారం, సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు. హింస చేస్తోంది వాళ్లే, పిటిషనర్లూ వాళ్లే..ఇదెక్కడి అరాచకం. గతంలో బాబాయిని హత్య చేసి ఫేక్ ప్రచారం చేశారు. ఇప్పుడూ అదే తంతు. ఫేక్ ప్రచారం చేసి పిటిషన్లు వేస్తున్నారు. కోర్టులకు వెళ్లి తప్పుడు లిటిగేషన్లు వేసి క్రిమినల్ లిటిగెంట్లుగా తయారయ్యారు. హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టుకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ఈసీ ఆదేశాలు అనుసరిస్తామని కూటమి పార్టీల తరపున ప్రకటన విడుదల చేశాం. ప్రజాస్వామ్యంలో ఉండి దానికి అనుగుణంగా పనిచేయటమే మాకు తెలుసు. రాజకీయ పార్టీగా వాళ్లు చేసే అరాచకాలను చూస్తూ వదిలివేయలేం. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ దాడులు చేసి వాహనాలు దహనం చేసి హింసా త్మక ఘటనలకు పాల్పడింది. రాజకీయ ముసుగులో గొడ్డలి పార్టీ నిరంతరం ఇదే తరహా ఘటనలకు పాల్పడుతోంది. అసత్యాలను పదేపదే చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. కేవ లం ప్రెస్‌మీట్లు పెట్టడానికే గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బెంగుళూరు నుంచి అమరావతికి వచ్చి వెళ్లిపోతున్నారని వ్యాఖ్యానించారు.

### ఇలాంటి క్రిమినల్స్‌ను ఎప్పుడూ చూడలేదు

బెంగుళూరులో కుట్రలు చేయడం... ఏపీకి వచ్చి ఆరోపణలు చేయడం ఇదే గొడ్డలి పార్టీ చేస్తున్న పని. హిట్ అండ్ రన్ తరహా లో బురద చల్లేసి వెళ్లిపోతున్నాడు. వైసీపీకి చెందిన మాజీ డిప్యూటీ స్పీకర్ ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ జరిగిందని స్పష్టంగా చెబితే ఆ పార్టీ అధ్యక్షుడు మాత్రం అసత్యాలు చెబుతాడు. గత పాలనలో జరిగిన స్థానిక సంస్థల్లో 24 శాతం ఏకగ్రీవాలు చేసు కున్నారు. రాజ్యాంగ పదవిలో పనిచేసిన వ్యక్తి అరాచకాలు సృష్టిం చి ఏకంగా అప్పటి ఎస్ఈసీనే భయపెట్టారు. ఆయన ప్రాణ భయంతో కేంద్రం నుంచి భద్రత తీసుకోవాల్సిన పరిస్థితి. రాజకీ యాల్లో ఇలాంటి క్రిమినల్స్‌ను నేనెప్పుడూ చూడలేదు. నేరస్థులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నానాయాగీ చేస్తున్నారు. రాజకీయ పార్టీగా వైసీపీ దాడులకు తెగబడింది, హింసకు ప్రేరేపించింది. మా కూటమి ఎప్పుడూ హింసకు పాల్పడదు, ప్రేరేపించదని స్పష్టం చేశారు.

### స్థానిక సంస్థలు జరక్కూడదన్నదే వైసీపీ అజెండా

స్థానిక సంస్థల ఎన్నికలు జరక్కూడదన్నదే వైసీపీ సింగిల్ అజెం డా. అందుకే బరితెగించి హింసాత్మక ఘటనలకు తెగబడుతోంది. గతంలోనూ..ఇప్పుడూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బాధితులు. మా వాళ్లనే కొట్టి ఎదురుదాడికి పాల్పడుతోంది వైసీపీ. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు అభివృద్ధికి ఓ అవకాశంగా భావించాం. ఆ పార్టీ ఈ అభివృద్ధిని కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. నేరమయ రాజకీయాల్ని ఛేదించటం సవాలే కానీ కష్టమేమీ కాదు. ఫ్యాక్ష నిజం, నక్సలిజం వంటి సమస్యలు చూశాం. కానీ ఏకంగా ఓ రాజకీయ పార్టీ చేస్తున్న నేరమయ రాజకీయాలతో అలాంటి సమ స్యలు ఉత్పన్నం కావడం తొలిసారి చూస్తున్నా. వైసీపీ వాళ్లు నామి నేషన్లు వేసుకునేందుకు పోలీసులు పూర్తి భద్రత కల్పించారు. ఇంత చేస్తున్నా కోర్టుకు వెళ్లి లేనిపోని పిటిషన్లు, ఫిర్యాదులు చేస్తున్నారు. పోటీ చేయకుండా టీడీపీ వెనక్కు తగ్గిపోవాలా? ప్రజాస్వామ్యంలో ఇదెక్కడి చోద్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకున్న వ్యక్తి కూడా ఆస్తుల గురించి మాట్లాడతారా? అని ప్రశ్నించారు.

### నాడు పులివెందుల, కడపలో ఏకగ్రీవాలు దౌర్జన్యం కాదా?

గత స్థానికసంస్థల ఎన్నికల్లో పులివెందులలో 33 సీట్లూ ఏకగ్రీవ కావటం దౌర్జన్యం కాదా? కడపలో 79 శాతం ఎంపీ టీసీలు, జెడ్పీటీసీలు 76 శాతం ఏకగ్రీవం చేసుకున్నారు. జగన్ గురి వింద తరహాలో మాట్లాడుతున్నారు. కుప్పం, పిఠాపురం, మంగళగిరిలో స్వేచ్ఛగానే నామినేషన్లు వేశారు. శాంతి భద్రత లకు ఎట్టి పరిస్థితుల్లోనూ విఘాతం కలగనివ్వం. హింసకు ప్రతిహింస మా విధానం కాదు. అదే సమయంలో భయపడి వెన్ను చూపేది లేదు. నిన్న మూడుగంటల పాటు గొంతు చించు కున్న వ్యక్తి తమ కార్యకర్తలది తప్పని ఎక్కడా చెప్పలేదు. పులి వెందులలో ఎప్పుడూ ప్రజాస్వామ్యం లేదు. నాడు ఎదురు మాట్లాడిన వారి గొంతు నొక్కేశారు. ఇప్పుడు కూటమి పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థను చూశాక వారికి ఫ్రస్టేషన్ పెరిగిపో తోంది. కుట్రలు కుతంత్రాలతో రక్తపాతం సృష్టించాలని ప్రయ త్నం చేస్తున్నారు. వారి ఆటలు సాగనివ్వం. రాష్ట్ర ప్రతిష్ఠ దిగజా రేందుకు మేం ఏమాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు.

### స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకుని గగ్గోలు పెడుతారా

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. 28 జిల్లాల్లో 9829 ఎంపీటీసీలకు గానూ మొత్తం 51,902 నామినేషన్లు

(తరువాయి 3లో..)









## తుపాను హెచ్చరికలపై అప్రమత్తం

- లోతట్టు కాలనీ ప్రజలకు హెచ్చరికలు
- మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో పాటు తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం సీఎస్ సాయిప్రసాద్, ఆర్టీజీఎస్ అధికారులతో సమీక్షించారు. ప్రజలకు ముందస్తు సూచ నలు జారీ చేయడంతో పాటు అధికార యంత్రాంగం అప్రమ త్తంగా ఉండాలని ఆదేశించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం తుపానుగా బలపడే అవకాశం ఉంద ని..మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ నేపథ్యంలో తీరప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని లోతట్టు కాలనీల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అత్యవసర సహాయం, సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించేలా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

## సెమీకండక్టర్ రంగంలో
# ఏపీకి కేంద్రం అండ

- ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబుకు రైల్వేమంత్రి హామీ
- రూ.10 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ప్రతిపాదనలు
- అమరావతి-విశాఖ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్
- ఏఐ మౌలిక సదుపాయాల అభివృద్ధికి విజ్ఞప్తి



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను సెమీకండక్టర్ డిజైన్ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ రంగంలో పరిశోధన, అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, సామర్థ్యాల పెంపునకు మద్ద తు అందిస్తామని తెలిపారు. కృత్రిమ మేధ అభివృద్ధి, ఏఐ మౌలిక సదుపాయాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో రైల్వేశాఖ చేపట్టిన ప్రాజెక్టు లను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని కోరారు. ఇప్పటికే పెండింగ్‌లోని వివిధ పనులకు సంబంధించిన డీపీఆర్‌లకు ఆమో దం తెలిపి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోర్టుల నుంచి వివిధ ప్రాంతాలకు సరకు రవాణా సౌకర్యాలను మెరుగు పరిచేందుకు తొమ్మిది పోర్టులకు అవసరమైన కనెక్టివిటీని ఏర్పాటు చేసేలా కేంద్రమంత్రి ఆమోదం తెలియచేశారు. సెమీ కండక్టర్ డిజైన్, పరిశోధన, అభివృద్ధితో పాటు ఈ రంగంలో శిక్షణ అందించేందుకు కూడా ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ సహకా రం అందిస్తుందని తెలిపారు.

**విజయవాడ బైపాస్ లైన్‌కు రూ.3,197 కోట్లు**

రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు ముఖ్యమంత్రి పలు ప్రతిపాదనలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ బైపాస్ నిర్మాణానికి రూ.3,197 కోట్లు, కొవ్వూరు-భద్రాచలం రైల్వే ప్రాజెక్టుకు రూ.2,860 కోట్లు, ఒంగోలు-దొనకొండ రైల్వే ప్రాజెక్టుకు రూ.1,800కోట్లు, అనకాపల్లి-కొత్తవలస బైపాస్ ప్రాజెక్టుకు రూ.2,190 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు వివరించారు. విజయవాడ బైపాస్‌లో భాగంగా కృష్ణా నదిపై రెండు కొత్త వంతెనలను నిర్మించాలని సీఎం కోరారు. కొవ్వూరు-భద్రాచలం ప్రాజెక్టును వ్యయ భాగస్వామ్య పద్ధతిలో చేపట్టాలని ప్రతిపాదించారు. విజయవాడ-ఇటార్సీ, ఖరగ్‌పూర్-విజయవాడ రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచే దిశగా నాలుగు లైన్ల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సూచించా రు. అమరావతి-విశాఖపట్నం మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖపట్నం, అమరావతిలో రెండు భారీ కోచింగ్ టెర్మినళ్ల ఏర్పాటుకు ఇప్పటికే అంగీకారం లభించింది. రైల్వేకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు కూడా ఈ భేటీలో చర్చ జరిగింది.

**విశాఖ నుంచి బెంగళూరు, తిరుపతికి కొత్త రైళ్లు**

విశాఖపట్నం నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు స్లీపర్ వందేభారత్ రైలును నడపాలని సీఎం కోరారు. దీనికి కేంద్ర మంత్రి అంగీకారం తెలియజేశారు. విశాఖపట్నం-తిరుపతి మధ్య పగటిపూట సీటింగ్ సౌకర్యంతో మరో రైలును ప్రవేశపెట్టేందుకు కూడా కేంద్రమంత్రి సమ్మతి తెలిపారు. కొత్తగా నిర్మించిన కనిగిరి -విజయవాడ రైల్వేమార్గంలో ప్రయాణికుల రైలుసేవలను ప్రారం భించాలని కోరారు. రాష్ట్రంలోని పోర్టుల నుంచి అంతర్గత ప్రాంతా లకు సరకు రవాణాను సులభతరం చేసేందుకు తూర్పు-పశ్చిమ ప్రాంత రాష్ట్రాల నుంచి రైల్వే కనెక్టివిటీని బలోపేతం చేయాలని ప్రతిపాదించారు. తొమ్మిది పోర్టులను వాటి పరిధిలో ఉన్న ప్రాంతా లతో అనుసంధానించేందుకు అవసరమైన కనెక్టివిటీలో మిగిలిన లింకులను పూర్తి చేసేందుకు సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పోర్టుల ద్వారా ఎగు మతులు, దిగుమతులు పెరగడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ఊతం లభించనుందని స్పష్టం చేశారు. ఈ భేటీలో వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## దాడులు... పిటిషన్లు...లిటిగెంట్లు...
# ఇదే గొడ్డలిపార్టీ నైజం







(2వ పేజీ తరువాయి..)

దాఖలు అయ్యాయి. 659 జెడ్పీటీసీ స్థానాలకు గానూ మొత్తం 5724 నామినేషన్లు వేసుకోగలిగారు. 2021లో జరిగిన స్థానిక ఎన్నిక ల్లో నాటి ప్రభుత్వం విధ్వంసం సృష్టించింది. నామినేషన్లు వేసు కునే అవకాశం కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు స్వేచ్ఛగా ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్లు పడినా గొడ్డలి పార్టీ గగ్గోలు పెడుతోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపే మా ప్రయత్నాలకు ఇలాంటి వ్యక్తులు అడ్డుపడితే అది కుంటు పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**గొడ్డలి పార్టీ చర్యలతో రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతోంది**

2019-24 మధ్య ప్రజలు నిద్రలేని రాత్రులు గడిపారు. కనీసం రోడ్లపైకి కూడా రాలేని పరిస్థితి. 2024లో కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో ప్రజల మద్దతు సాధించింది. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ అను నిత్యం కష్టపడుతున్నాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై దృష్టి పెట్టి కోల్పోయిన బ్రాండ్‌ను పునరుద్ధరించాం. రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీ బ్రాండ్‌తోనే సాధించగలిగాం. వేగంగా అనుమతులు ఇస్తే ఎక్కువ పరిశ్రమలు వస్తాయి, ఎక్కువ మందికి ఉద్యోగాల కల్పన జరుగుతుంది. కేవలం ఒప్పందాలే కాదు ఉత్పత్తి దశకు వెళ్లేంత వరకూ ఫాలో అప్ చేస్తున్నాం. ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయని పొరుగు రాష్ట్రాలు యావత్ దేశం గుర్తించింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రా మివేత్తలు ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చింది. పెట్టుబడుల కోసం... పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించడం కోసం ఎస్క్రో ఖాతాల ద్వారా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు అంది స్తున్నాం. ప్రజలు ఒక్క నిముషం ఏమరు పాటుగా ఉన్నా వైసీపీకి చెందిన వ్యక్తులు నిలువునా ముంచేస్తారు. గొడ్డలి పార్టీ చేసే చర్యల వల్ల రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతోందని ఆవేదన చెందారు.

**బీసీలకు న్యాయం చేస్తున్నా అడ్డుకున్నారు**

సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసి చూపించాం. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే కేసులతో అడ్డుకున్నారు. భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు, రాయలసీమ రైజింగ్‌తో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌గా మార్చాం. ఎల్‌నినో లాంటి తీవ్ర కరువుతో లోటు వర్షపాతం ఉంది. కానీ సమర్థ నీటి నిర్వహణతో ప్రభావాన్ని తగ్గించగలిగాం. గత పాలకులు జల్ జీవన్ మిషన్ సక్రమంగా వినియోగించుకుని ఉంటే ఇవాళ రాష్ట్రానికి ఇబ్బందులు ఉండేవి కావు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేసి నిధులు మళ్లించేశారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి జల్‌జీవన్ మిషన్ లాంటి వాటిని పున రుద్ధరించాం. స్థానిక సంస్థలకు నిర్దేశించిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా సక్రమంగా వాటికే వెళ్లేలా చేస్తున్నాం. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించలేకపోతే స్థానిక సంస్థలు అభివృద్ధి నిధు లు వచ్చే పరిస్థితి ఉండదు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల ద్వారా స్వపరిపాలన ఉంటేనే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందు తాయి. బీసీలకు న్యాయం చేయాలని 34 శాతం రిజర్వేషన్ చేస్తే వైసీపీ 59 పిటిషన్లతో అడ్డుకుంది. దీనికోసం ఓ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీలకు పూర్తిస్థాయి న్యాయం జరిగేలా చేశాం. జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వటంతో పాటు పార్టీ పరంగానూ న్యాయం చేయగలిగామని తెలిపారు.

**మేనకోడలు వివాహానికీ అడ్డంకులే..విలువలు లేని వ్యక్తి**

రాజకీయ పార్టీలకు వ్యక్తిగత విద్వేషాలు ఉండకూడదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కలిసి పనిచేయాలి. కానీ ఏపీలోని ఓ పార్టీకి అవేమీ పట్టవు. వ్యక్తిగత కక్షలతో వారి అజెండా. ఫ్యాక్షన్ మనస్తత్వం కలిగిన వ్యక్తి నుంచి అంతకంటే ఎక్కువ ఊహించ లేం. సీబీఐ, ఈడీ లాంటి కేసులు చుట్టూ ఉన్నాయి. అక్రమా స్తుల కేసులు, మద్యం అక్రమాలు ఇలా ఎన్నో కేసులు ఎదు ర్కొంటున్నారు. అతని కారణంగా ఎంతోమంది అధికారులు, రాజకీయ పార్టీ నేతలు జైలుకు వెళ్లారు. ఆ పార్టీ అధ్యక్షుడి వ్యవహార శైలి అంతా విధ్వంసం మాత్రమే. బాబాయిని చంపేసి నేరం చెల్లెలిపై నెట్టేశాడు. నిందితుడిని అరెస్టు చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకున్న వ్యక్తి విలువల గురించి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. రాజకీయ విలువలు ఎటూ లేవు. కనీసం నైతిక విలువలు కూడా లేకుండా పోయా యి. కుటుంబ విలువలు వదిలేసి ఆస్తుల కోసం సొంత తల్లికి, చెల్లికి కూడా అన్యాయం చేస్తున్నాడు. మేనకోడలు వివాహానికి యలహంక ప్యాలెస్ ఇవ్వనని చెబుతున్నాడు. ఇదేం చోద్యం. ఆస్తిలో చెల్లెలికి కూడా భాగం ఉంది. మేనకోడలి పెళ్లిని అడ్డుకు ని కంస మామగా తయారయ్యాడు. అతని మనస్తత్వం రాష్ట్రానికి ఎంత ప్రమాదకరం అన్నది ప్రజలకు కూడా తెలియాలి. రక్త బంధానికి కూడా విలువ ఇవ్వని వ్యక్తి ఇక ప్రజలకు ఏం విలువ ఇస్తారు. ప్రజల సమస్యల గురించి చర్చించడానికి అసెంబ్లీకి రమ్మంటే అక్కడికీ రావటం లేదు. అలాంటి వ్యక్తులను ఎంచుకోవటం వల్ల సమాజానికి భద్రత వస్తుందా అనేది ప్రజలు ఆలోచన చేయాలి. ఎవరికి నేర చరిత్ర ఉందో ప్రజలు అర్థం చేసుకుని వ్యవహరించాలని కోరారు.

చైతన్యరథం




**స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజాస్వామ్యం కూలిపోతోందని జగన్‌మోహన్ రెడ్డి గంటన్నర ప్రెస్‌మీట్‌లో అబద్ధాలు వల్లెవేశారు. ఏకగ్రీవాలపై ఆయన మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. 2021లో కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో 50 డివిజన్లకు గాను 24 డివిజన్లు, పులివెందులలో 33 వార్డులు, రాయచోటిలో 34, పుంగనూరులో 33, మాచర్లలో 33 వార్డులు వైసీపీకి ఏకగ్రీవం అయ్యాయి. జగన్ రెడ్డికి గుర్తులేదా? అప్పుడు ఆరాచకాలు చేసి ఏకగ్రీవాలు సాధించి, ఇప్పుడు అమాయకంగా మాట్లాడితే ప్రజలు నమ్ముతారనే భ్రమలో జగన్ ఉన్నారు.**

- అప్పుడు ఏకగ్రీవాలు ప్రజాభిమానమా... ఇప్పుడు ఏకగ్రీవాలు ప్రజాస్వామ్య విధ్వంసమా?
- అప్పుడు పోటీ లేకపోవడం నాయకత్వ బలమా... ఇప్పుడు పోటీ లేకపోవడం ప్రభుత్వ దౌర్జన్యమా?
- 2021 స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పే జగన్ మాట పచ్చి అబద్ధం.
- 2021లో జరిగిన హింసతో పోలిస్తే నేడు జరిగింది పిసరంతే... హింసకు ఆజ్యం పోసింది గొడ్డలి పార్టీనే.

**2021 స్థానిక సంస్థ ఎన్నికలు- నేరాలు- ఘోరాలు**

| | |
|---|---|
| బలవంతపు నామినేషన్ల ఉపసంహరణ | 1045 |
| రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన అక్రమ కేసులు | 322 |
| బెదిరింపులు | 241 |
| ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు | 182 |
| దాడులు | 160 |
| ఆస్తుల విధ్వంసం | 118 |
| హత్యాయత్నాలు | 48 |
| కిడ్నాప్ లు | 48 |
| హత్యలు | 3 |

**బలవంతపు ఏకగ్రీవాలు**

| నియోజకవర్గం | మొత్తం పంచాయతీలు | ఏకగ్రీవాలు |
|---|---|---|
| పుంగనూరు (చిత్తూరు) | 85 | 85 |
| మాచర్ల (గుంటూరు) | 77 | 74 |
| పూతల పట్టు (చిత్తూరు) | 152 | 46 |
| తంబలపల్లి (చిత్తూరు) | 102 | 30 |
| చంద్రగిరి (చిత్తూరు) | 121 | 71 |
| శ్రీకాళహస్తి (చిత్తూరు) | 72 | 34 |
| పులివెందుల (కడప) | 108 | 90 |
| బనగానపల్లి (కర్నూలు) | 102 | 46 |

**2014లో టీడీపీ పాలనలో పట్టణ స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒకశాతం మాత్రమే ఏకగ్రీవాలు జరిగాయి.**

- 2014లో ఎంపీటీసీలు 2శాతం ఏకగ్రీవాలు జరిగితే... 2021 వైసీపీ హయాంలో ఏకంగా 24శాతం ఎంపీటీసీలు ఏకగ్రీవాలు అయ్యాయి. 2014లో 0.09శాతం జెడ్పీటీసీలు ఏకగ్రీవాలు అయితే 2021లో 19శాతం ఏకగ్రీవాలు జరిగాయి.
- అప్పటి స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కేంద్ర హోం శాఖకు లేఖ రాసి వైసీపీ దౌర్జన్యాలు, హింస కారణంగా ఎన్నికలు ప్రమాదంలో పడ్డాయని, కలెక్టర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలపై ఒత్తిడి తెచ్చారని, తనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.




**క్రిమినల్ లిటిగెంట్/పొలిటికల్ కాన్‌స్పిరసీ (కుట్ర) :**

- ఎన్నికలను అడ్డకోవడానికి 59 క్రిమినల్ లిటిగేషన్లు వేసింది గొడ్డలి పార్టీయే.
- రాజ్యాంగబద్ధంగా రాష్ట్రానికి రావలసిన 16వ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.12,500 కోట్లను అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ కుట్ర చేస్తోంది.
- ఎన్నికల రద్దుకు కోర్టులు నిరాకరించడంతో వైసీపీ ఎంపీలు అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి హింసకు దిగారు.
- ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ సెంటర్లోకి ముగ్గురికే అనుమతి ఉండగా ఎంపీ అవినాష్ రెడ్డి 500మందితో ఆరు కార్లు వేసుకొని నామినేషన్ సెంటరుకు వచ్చి టీడీపీ నేతలను, కార్యకర్తలను అధికారులను బెదిరించారు.
- ఎంపీలు అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డి... 144 సెక్షన్ ఉల్లంఘించి హింసకు పాల్పడ్డారు.
- రాయచోటిలో పంజాబ్ మాఫియా ఆయుధాలతో మంత్రి హత్యకు కుట్ర చేశారు.
- రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలకు గాను 3 జిల్లాలలోనే హింస ఎందుకు జరుగుతోంది.
- కుప్పం, పిఠాపురంల్లో వైసీపీ నామినేషన్లు వేసింది నిజం కాదా
- 2021లో పులివెందుల, పుంగనూరుల్లో టీడీపీ నామినేషన్లు చింపివేయలేదా?
- స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 34 శాతాన్ని గొడ్డలి పార్టీ అడ్డుకున్న మాట వాస్తవం కాదా.
- నేరాలు చేయడం వాటిని ఎదుటివారిపై నెట్టడం గొడ్డలిపార్టీకి వెన్నతో పెట్టిన విద్య కాదా.

**2026 స్థానిక సంస్థ ఎన్నికలు- నేరాలు- ఘోరాలు**

- పుంగనూరు నియోజకవర్గంలో వైసీపీ రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి అధ్వర్యంలో ఆరు కార్లు వేసుకొని సుమారు 100 మంది అనుచరులతో ఎన్నికల కోడ్ ఉల్లఘించి దాడులకు దిగారు.
- రాయచోటి నియోజకవర్గంలో గండికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 5 వాహనాలు తగలబడ్డాయి/ధ్వంసం. సుమారు 15 కార్లు డ్యామేజ్ చేశారు.
- పులివెందులలో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మందితో భారీ ర్యాలీగా వచ్చి పోలీసులపై దాడి చేశారు.

## కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

మంగినపల్లి ఎలీషా, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

- దర్శిలో వందల మందితో నామినేషన్ వచ్చి ఎన్నికల కోడ్ ఉల్లంఘన అని అడ్డుకున్న ఎస్సై ఏడుకొండలుపై దాడి చేసిన వైసీపీ నేతలు
- మార్కాపురం జిల్లా కనిగిరిలో విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడులకు తెగబడ్డారు.
- తంబళ్లపల్లెలో టీడీపీ శ్రేణులపై పెట్రోల్ బాంబులు, రాడ్లతో భౌతిక దాడులు చేశారు.
- యర్రగొండపాలెంలో నామినేషన్ కేంద్రం వద్ద పోలీసులపై దౌర్జన్యం చేస్తూ దాడులకు దిగారు.
- కర్నూలు జిల్లా పత్తికొండ (కృష్ణగిరి మండలం): మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి ట్రాక్టర్‌లో గులకరాళ్లతో వచ్చి టీడీపీ అభ్యర్థులపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు.
- చిత్తూరు జిల్లా చంద్రగిరి (కురవపల్లి): అక్టోబరు 22వ తేదీ రాత్రి టీడీపీ సింగిల్ విండో చైర్మన్ మట్టం ప్రభాకర్ కారును వైసీపీ శ్రేణులు ధ్వంసం చేశాయి. పెట్రోల్ క్యాన్‌లతో ఆయన ఇంటిపై కూడా దాడి చేశారు.
- అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం: టీడీపీ నేతలపై దాడి. పోతుపేట గ్రామ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఆనంద్ రెడ్డిలకు తీవ్ర గాయాలు. పెద్దమాండ్యంలో రాళ్ల దాడి, రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం.
- యద్దలపాడు ఎంపీడీవో కార్యాలయం: 300 మంది వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రంలోకి దూసుకొచ్చారు. 144 సెక్షన్ ఉన్నా జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు.
- ఫ్యాక్షన్ సంస్కృతికి ఘోర పరాజయంతో శాశ్వత సమాధి కట్టడం ఖాయం.
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాష్ట్రాన్ని అశాంతి పాల్జేయాలని చూసే ఏ ఒక్క గొడ్డలి ముఠా నాయకుడినీ కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు.

చైతన్యరథం



# చెప్పాం... చేస్తున్నాం...

## అభివృద్ధి - సంక్షేమం - సామాజిక న్యాయం - సుపరిపాలనకి

## చిరునామాగా చంద్రన్న సారధ్యంలోని కూటమి ప్రభుత్వం

- ❑ **34 శాతంపైగా బీసీలకు రిజర్వేషన్లు**
- ❑ **సామరస్యంగా ఎస్సీ వర్గీకరణ**
- ❑ **జీవో 3 కన్నా ఆదివాసీ గిరిజనులకు మెరుగైన రిజర్వేషన్లు**
- ❑ **మైనార్టీలకు 10 మున్సిపల్ ఛైర్మన్లు**
- ❑ **మహిళలకు 60 శాతం పైగా మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు**

- చట్టసభల్లో బీసీలకు అత్యఅధిక ప్రాధాన్యత కల్పించేలా 34 శాతంపైగా రిజర్వేషన్లు.
- కోర్టు తీర్పుల పేరుతో బీసీలకు గొడ్డలి పార్టీ అన్యాయం.
- ఓసీ స్థానాలైన విశాఖ, నెల్లూరు, విజయనగరం స్థానాల్లో బీసీ మహిళలకు కేటాయింపు.
- బీసీ కార్పొరేషన్‌కు రూ.32వేల కోట్లు కేటాయించి, బీసీలకు ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు.
- కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 100కు పైగా సంక్షేమ పథకాల్లో ఎక్కువ శాతం లబ్ధి చేకూరుతుంది కూడా బీసీలకే.
- వివిధ పథకాల కింద బీసీ కార్పొరేషన్ ద్వారా రెండేళ్లలో 117.68 లక్షల మంది బీసీ లబ్ధిదారులకు రూ.32,533.68 కోట్లు అందజేశాం.
- ఆంధ్రప్రదేశ్ బీసీల ఆత్మగౌరవం, రక్షణ, సామాజిక న్యాయం కోసం 'బీసీ రక్షణ చట్టం–2026' చట్టం తీసుకొస్తున్నాం.
- మత్స్యకారులకు (మత్స్యకారుల సేవలో, జీవో నెం.217 రద్దు).




- 2024–27 బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి సుమారు రూ.1.37 లక్షల కోట్లు కేటాయింపు.
- గౌడ, గీత కులాలకు 10% మద్యం దుకాణాల కేటాయింపు.
- వడ్డెరలకు మైనింగ్ క్వారీ లీజుల్లో 33% కేటాయింపు.
- నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25వేలకు వేతనాల పెంపు.

- మత్స్యకారుల కోసం జీవో నెం.217 రద్దు–నీటి వనరులపై హక్కు.
- స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు.
- ఎస్సీల సంక్షేమం కోసం రెండున్నరేళ్లలో రూ.40,925 కోట్లు కేటాయించి ఖర్చు.
- 'జగ్జీవన్ జ్యోతి' కింద ఎస్సీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేత.
- స్వయం ఉపాధి యూనిట్లను సబ్సిడీపై అందిస్తూ ఆర్థిక భరోసా.
- కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో ఎస్టీల సంక్షేమం కోసం రూ.24,908 కోట్లు కేటాయించి ఖర్చు.
- గిరిజన గ్రామాల్లో 'అడవి తల్లి బాట' కార్యక్రమం ద్వారా రూ.1,005 కోట్లు ఖర్చు చేసి 1069 కి.మీ. రహదారుల నిర్మాణం.
- ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టే ఎస్టీలకు 35%, మహిళా పారిశ్రామికవేత్తలకు 45% రాయితీ కల్పిస్తూ ఆర్థిక భరోసా.
- ఈ రెండున్నరేళ్ల కాలంలో మైనార్టీ సంక్షేమానికి రూ.16,147.23 కోట్లు కేటాయించి ఖర్చు.
- రాష్ట్రవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఇమామ్, మౌజమ్‌లకు నెలకు రూ.10వేలు, రూ.5వేలు చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు అందజేత.
- 1,500 వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని సర్వే చేశాం. త్వరలో వాటిని ఆన్‌లైన్ చేస్తాం.
- హజ్ యాత్ర చేస్తున్న ప్రతి ముస్లింకు రూ.లక్ష ఆర్థిక సాయం.
- వక్ఫ్ బోర్డు పునరుద్ధరణ–అన్ని వర్గాలకు ప్రాధాన్యం.
- 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5వేల చొప్పున గౌరవ వేతనానికి రూ.81 కోట్లు.



# జగన్ కుట్రలపై 'సిట్' వేయాలి

- స్థానిక ఎన్నికల్లో మితిమీరిన అరాచకాలు
- అంతర్రాష్ట్ర ముఠాలకు తీసిపోని రీతిలో వైసీపీ మూకల నేరాలు
- పలు ప్రాంతాల్లో వైసీపీ దౌర్జన్యాలు, హింసాత్మక ఘటనలపై ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన కూటమి నేతలు
- కంజరభట్స్, రామంతపూర్ నేర ముఠాల కంటే ప్రమాదకరంగా 'జగన్ గ్యాంగ్' తీరు: ఎమ్మెల్సీ వర్ల
- కూటమికి దీటుగా నామినేషన్లు వేసి.. బయటేమో దొంగ ఏడుపులా?
- వైఎస్సార్సీపీ క్రిమినల్ మనస్తత్వం బయటపడిందన్న చిల్లపల్లి శ్రీనివాసరావు
- దొంగే దొంగ అన్నట్టు వైసీపీ తీరు.. జగన్ నాటకాలు ఇక సాగవన్న పాతూరి నాగభూషణం



అమరావతి (చైతన్యరథం): ఘోర నేరాలకు జాతీయస్థాయిలో పేరొందిన కరడుగట్టిన ముఠాల స్థానంలో రాష్ట్రంలోని జగన్ ముఠాను కూడా చేర్చవచ్చని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య మండిపడ్డారు. స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు పక్కా ప్రణాళికతో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న జగన్ క్రిమినల్ ఆలోచనలు, కుట్రలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ పన్నిన కుట్రలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు శనివారం కూటమి పార్టీ నేతల ప్రతినిధి బృందం ఫిర్యాదు చేసింది.

రాష్ట్రంలో వైసీపీకి పట్టు ఉన్న ప్రకాశం, రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో ఆ పార్టీ శ్రేణులు సాగించిన దాడులు, విధ్వంసాలు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఎమ్మెల్సీ వర్ల రామయ్య, జనసేన నేత, ఏపీఎంఐఎస్‌డీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర నేత పాతూరి నాగభూషణం, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్.రాజశేఖర్, ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, బీజేపీ నేత శ్రీనివాసరావులతో కూడిన బృందం ఎన్నికల కమిషనర్‌కు సమగ్ర లిఖితపూర్వక ఫిర్యాదును అందజేసింది. ప్రకాశం, రాయలసీమ తదితర ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సందర్భంగా కూటమి అభ్యర్థులు, పోలీసులపై వైసీపీ గూండాలు సాగించిన దౌర్జన్యాలు, బెదిరింపులు, వాహనాల ధ్వంసానికి సంబంధించిన స్పష్టమైన వీడియో ఆధారాలతో కూడిన పెన్ డ్రైవ్‌ను ఎన్నికల కమిషనర్‌కు సమర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపాలనే దురుద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నేరపూరిత కుట్రకు తెరలేపిందని మండిపడ్డారు. గత తొమ్మిది రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే, కూటమి ప్రభుత్వం వైపే ప్రజలు ఉన్నారనే విషయం స్పష్టమైంది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే ప్రజలు తమను అంగీకరించరని, గెలిచే దాఖలాలు ఏమాత్రం లేవని నిర్ధారణకు వచ్చిన వైఎస్సార్సీపీ నేతలు, ఎన్నికలను ఎలాగైనా నిలిపివేయాలనే ఏకైక లక్ష్యంతో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారు. గతంలో నేర చరిత్ర కలిగిన కంజరభట్స్ గ్యాంగ్, రామంతపూర్ గ్యాంగ్, నాందేడ్ గ్యాంగ్, స్టువర్టుపురం గ్యాంగ్ లాంటి ఆరితేరిన ముఠాలు ఎంత పక్కా ప్లాన్ ప్రకారం నేరాలు చేసేవో, సరిగ్గా అదే పద్ధతిలో నేడు జగన్ మోహన్ రెడ్డి బృందం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆ ముఠాల జాబితాలో నేడు 'జగన్ గ్యాంగ్' కూడా చేరిందని చెప్పడానికి ఏమాత్రం సందేహించాల్సిన పనిలేదన్నారు. వాళ్లే దాడులు చేయడం, తిరిగి తామే బాధితులమంటూ అబద్ధాలు ప్రచారం చేయడం అలవాటుగా మార్చుకున్నారని ఆరోపించారు. వాళ్లే నామినేషన్ పత్రాలు చించుకోవడం, పోలీసులను కొట్టడం, బారికేడ్లు ధ్వంసం చేయడం వంటి పనులు చేసి, వాటిని కూటమి నేతలపైకి నెట్టేందుకు తప్పుడు ఆధారాలు సృష్టిస్తున్నారని వర్ల రామయ్య మండిపడ్డారు.

## నామినేషన్లపై పచ్చి అబద్ధాలు

వైసీపీ వారిని నామినేషన్లు వేయనివ్వడం లేదంటూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని విమర్శించారు. మున్సిపాలిటీల్లో తెలుగుదేశం పార్టీ 8,774 నామినేషన్లు దాఖలు చేస్తే, వైఎస్సార్సీపీ ఏకంగా 8,128 నామినేషన్లు వేసింది. జెడ్పీటీసీలకు సంబంధించి టీడీపీ 2,078 నామినేషన్లు వేయగా, వైఎస్సార్సీపీ 1,815 నామినేషన్లు వేసింది. ఎంపీటీసీలు టీడీపీ 22,013 నామినేషన్లు దాఖలు చేస్తే, వైఎస్సార్సీపీ 20,556 నామినేషన్లు వేసింది. ఇంత భారీ సంఖ్యలో నామినేషన్లు వేసిన తర్వాత కూడా, వారిని ఎవరు అడ్డుకున్నారో, ఎక్కడ ఆటంకాలు ఎదురయ్యాయో జగన్ మోహన్ రెడ్డే సమాధానం చెప్పాలి. వైఎస్సార్సీపీ నేతలు కుట్ర పూరితంగా చేసిన నేరాలన్నింటినీ ఒక పట్టిక రూపంలో పొందుపరిచి, అందుకు సంబంధించిన వీడియో సాక్ష్యాలను పెన్ డ్రైవ్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు సమర్పించాం. ఈ వ్యవస్థీకృత అరాచకాలపై పూర్తిస్థాయి విచారణ నిమిత్తం డీజీపీకి ఆదేశాలు జారీ చేసి, వెంటనే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరాం. రాజకీయ ముసుగులో నేరపూరిత మనస్తత్వంతో వ్యవహరిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదు. అవసరమైతే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసి వారి పార్టీ గుర్తింపును సైతం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశాం. మా వినతిపై స్పందించిన ఎస్ఈసీ.. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## మారని వైసీపీ నైజం

అనంతరం జనసేన నేత, ఏపీఎంఐఎస్‌డీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గతంలో 2021లో అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా అయితే దౌర్జన్యాలు, అరాచకాలకు పాల్పడ్డారో, నేడు అధికారం కోల్పోయినా వైసీపీ నేతలు క్రిమినల్ మనస్తత్వాన్ని మార్చుకోలేదని మండిపడ్డారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో తమకు ఎక్కడైతే కాస్త బలం ఉందని భావిస్తున్నారో, అక్కడ ఉద్దేశపూర్వకంగా ఘర్షణలకు దిగుతూ దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా కేవలం ఈ ప్రాంతాల్లోనే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్లా నామినేషన్లు ఎంతో చురుగ్గా, పోటాపోటీగా జరిగాయి. అలాంటప్పుడు వైఎస్సార్సీపీ నేతలు దొంగ మాటలు చెప్పడం ఎందుకని ప్రశ్నించారు. దాదాపు 20 వేల మంది కొత్తగా ప్రజా నాయకత్వంలోకి వచ్చి, ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు సిద్ధమయ్యారు. అది ఏ పార్టీ వారైనా ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకొచ్చినప్పుడు, ఎన్నికలు సజావుగా సాగితే తమ ఉనికి ఎక్కడ గల్లంతవుతుందోనన్న భయంతోనే వైఎస్సార్సీపీ శ్రేణులు అల్లర్లకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, మంచి పాలనను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. ప్రభుత్వం సాధిస్తున్న ఫలితాలను, ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే వైఎస్సార్సీపీ ఇలాంటి విన్యాసాలకు తెరలేపిందని విమర్శించారు. వైఎస్సార్సీపీ చేస్తున్న అరాచకాలకు సంబంధించిన పూర్తి వీడియో ఆధారాలను రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఇప్పటికే కమిషన్ చర్యలు ప్రారంభించిందని, ఘర్షణలు, దౌర్జన్యాలకు కారణమైన వారిపై 'సిట్' ఏర్పాటు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూటమి పార్టీల తరఫున విజ్ఞప్తి చేసినట్లు స్పష్టం చేశారు.

## కేంద్ర నిధులను అడ్డుకోవడమే వారి ధ్యేయం

బీజేపీ రాష్ట్ర నేత పాతూరి నాగభూషణం మాట్లాడుతూ.. స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, జడ్పీటీసీ ఎన్నికలు సజావుగా పూర్తయితే రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏడాదికి సుమారు రూ.15,000 కోట్ల నిధులు వస్తాయన్నారు. ఆ నిధులు రాకుండా అడ్డుకోవడమే జగన్మోహన్ రెడ్డి ప్రధాన ఉద్దేశమని, అందుకే ఎన్నికలు జరగకుండా అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. నామినేషన్ల ప్రక్రియలో ప్రకాశం జిల్లా నుంచి రాయలసీమ వరకే వైసీపీ శ్రేణులు గొడవలు, అరాచకాలు సృష్టించే ప్రయత్నం చేశాయి. అయితే అక్కడ కూడా ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పడంతో పట్టు కోల్పోయారు. గుంటూరు నుంచి ఉత్తరాంధ్ర వరకు ఎక్కడా కూడా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని, ప్రజలు ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు.

దొంగతనం చేసినవాడే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి 'నా ఇంట్లో దొంగలు పడ్డారు' అని ఫిర్యాదు చేసిన విధంగా వైసీపీ నేతల తీరు ఉందని ఎద్దేవా చేశారు. తామే గందరగోళం సృష్టించి, తిరిగి రాష్ట్ర ఎన్నికల సంఘం, గవర్నర్, సుప్రీంకోర్టుల చుట్టూ వాళ్లే తిరుగుతున్నారని మండిపడ్డారు. 2021లో నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎస్ఈసీగా ఉన్న సమయంలో ప్రతిపక్ష నేతలను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని, పరిశీలన (స్క్రూటినీ) పేరిట తిరస్కరించి దారుణ అరాచకాలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. 'పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది' అన్నట్లు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా వారిలాగే చేస్తుందనే భయంతో వైసీపీ లేనిపోని కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల కోడ్ డిసెంబర్ 5 వరకు అమలులో ఉంది. ఆ లోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడకుండా ఉండాలంటే, అల్లర్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసమే ప్రత్యక్ష సాక్ష్యాలుగా వీడియో క్లిప్పింగ్స్, వార్తాపత్రికల ఆధారాలను సమర్పిస్తూ 'సిట్' ఏర్పాటు చేయాలని కూటమి పక్షాల తరఫున గట్టిగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షులతో కూడిన కూటమి సమన్వయంతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని చెప్పారు. స్థానిక సంస్థలను బలోపేతం చేసి, అభివృద్ధిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్నదే తమ ఉద్దేశమని, అందుకే ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దీన్ని జీర్ణించుకోలేకే వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని నాటకాలు ఆడినా, కుతంత్రాలు పన్నినా ఫలితాలు కూటమికి అనుకూలంగానే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గందరగోళం సృష్టిస్తున్న ఇటువంటి అరాచక శక్తుల నిజస్వరూపాన్ని మీడియా ప్రతినిధులు ప్రజల ముందు నిర్భయంగా బయటపెట్టాలని ఆయన కోరారు.



# స్థానిక ఎన్నికలను అడ్డుకోవడమే వైసీపీ అజెండా

**- అందుకే హింసాత్మక దాడులు**

**- నిలువరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి**

**- ఎస్ఈసీకి ఎమ్మెల్సీ వర్ల రామయ్య విజ్ఞప్తి**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ మొదలైననాటి నుంచీ వైసీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న హింసాత్మక దాడులపై టీడీపీ ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్‌లో మరింత పెద్ద స్థాయిలో హింస చెలరేగే ప్రమాదం ఉన్నందున ఎన్నికల సంఘం స్పందించి అల్లరి మూకలను నిలువరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠాకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య శనివారం వినతి పత్రం సమర్పించారు. దాని పూర్తి పాఠం:

**గౌరవనీయులైన సార్,**

విషయం: స్థానిక సంస్థల ఎన్నికలు-2026 - వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వ్యవస్థీకృత హింసాత్మక దాడులు - కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామం - వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామం - హింసాత్మక దాడులతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం - మరిన్ని హింసాత్మక దాడులు జరిగే ప్రమాదం - తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థన.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ హింసాత్మక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో తగినంత బలం లేకపోవడంతో నిరాశకు గురైన వైఎస్సార్‌సీపీ, ఎన్నికలను అడ్డుకునేందుకు చివరి ప్రయత్నంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ముగిసినప్పటికీ, ప్రజల్లో భయాందోళనలు సృష్టించి ఎన్నికలను నిలిపివేయాలనే దురుద్దేశంతో వైఎస్సార్‌సీపీ గూండాలు హింసాత్మక దాడులను కొనసాగిస్తున్నారు.

**అక్టోబర్ 23వ తేదీన సాయంత్రం, రాత్రి వేళల్లో ఇటువంటి రెండు ఘటనలు నమోదయ్యాయి.**

1. **కళ్యాణదుర్గం నియోజకవర్గం - బెస్తరపల్లి గ్రామంలో జనసేన కార్యకర్తపై దాడి**

కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో అక్టోబర్ 23వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో వైఎస్సార్‌సీపీకి చెందిన వడ్డే ధనుంజయ, బోయ చిరంజీవి తమ అనుచరులతో కలిసి జనసేన పార్టీ కార్యకర్త వడ్డే అనిల్ కుమార్‌తో గొడవకు దిగి, ఆయనపై దాడి చేశారు. ఈ దాడిలో అనిల్ కుమార్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అత్యవసర చికిత్స నిమిత్తం ఆయనను వెంటనే కళ్యాణదుర్గం ఆసుపత్రిలో చేర్పించాల్సి వచ్చింది.

2. **వినుకొండ నియోజకవర్గం - పొట్లూరులో టీడీపీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థిపై హత్యాయత్నం**

మరో ఘటనలో వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ వ్యక్తి గాదిపూడి వెంకట రామాంజనేయులు తన అనుచరులతో కలిసి, తెలుగుదేశం పార్టీ బలపరిచిన పొట్లూరు ఎంపీటీసీ అభ్యర్థి గోనుగుంట్ల హనుమంతరావును కారుతో ఢీకొట్టేందుకు ప్రయత్నించారు. 23వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో గోనుగుంట్ల హనుమంతరావు ఇతర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్నారు. ఆ సమయంలో గాదిపూడి వెంకట రామాంజనేయులు తన అనుచరులతో కలిసి ఏపీ 40 జీ 8777 రిజిస్ట్రేషన్ నంబరు గల కారును హనుమంతరావును హత్య చేయాలనే ఉద్దేశంతో ఆయనపైకి నడిపించారు. మొదటి ప్రయత్నం విఫలం కావడంతో కారును వెనక్కి తీసుకుని, మరోసారి హనుమంతరావు వైపు వేగంగా నడిపించారు. ఈ ఘటనతో అక్కడున్న ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. చివరకు అటుగా వెళ్తున్న ప్రజలు అక్కడికి చేరుకుని హనుమంతరావును రక్షించారు.

ఈ నేపథ్యంలో, ఇటువంటి హింసాత్మక దాడులకు పాల్పడుతున్న వారిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ తగిన కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అంతేకాకుండా, ఎన్నికలను నిలిపివేసేందుకు వైఎస్సార్‌సీపీ పన్నిన విస్తృతమైన దుష్ట కుట్రలో భాగంగా ఈ హింసాత్మక దాడులను పరిగణించడం అత్యంత అవసరం. అందువల్ల, ఎన్నికలను అడ్డుకునేందుకు వైఎస్సార్‌సీపీ ప్రేరేపిత కుట్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన హింసాత్మక ఘటనలన్నింటిపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాము.

**జతపరిచిన ఆధారాలు**

1. దాడిలో తీవ్రంగా గాయపడిన జనసేన పార్టీ కార్యకర్త వడ్డే అనిల్ కుమార్ ఫొటోలు.
2. గాయపడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోనుగుంట్ల హనుమంతరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫొటోలు.

**- ధన్యవాదాలతో,**

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య**

# అభివృద్ధికి అండగా నిలవండి.. కూటమిని గెలిపించండి

- **మంత్రి నిమ్మల రామానాయుడు విజ్ఞప్తి**
- **గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని వెల్లడి**
- **చిన్నపేట రాజీవ్ కాలనీలో చిరకాల సమస్యకు రూ.55 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణంతో శాశ్వత పరిష్కారం**



పాలకొల్లు (చైతన్యరథం): అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు ఇచ్చారు. ఏడెనిమిదేళ్లుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం లంకలకోడేరు గ్రామంలోని చిన్నపేట రాజీవ్ కాలనీ వాసులకు మంత్రి నిమ్మల రామానాయుడు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. రూ.55 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణంతోపాటు మంచినీటి సరఫరా పైపులైన్లను విస్తరించడంతో స్థానికులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులతోనూ, లంకలకోడేరు ఎంపీటీసీ కూటమి అభ్యర్థి మైలబత్తుల మిస్సమ్మతో కలిసి రాజీవ్ కాలనీలో శనివారం మంత్రి పర్యటించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2024 ఎన్నికల ప్రచార సమయంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు మహిళలు తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తుచేశారు. కుళాయిల ద్వారా వచ్చే నీటిని ఇంటి ఇంటి ముందు కల్లాపులకు, మొక్కలకు వినియోగించుకోవాల్సి వస్తుందని, అన్నం వండితే రంగు మారిపోతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి చెప్పారు. జలజీవన్ మిషన్ నిధుల ద్వారా మంచినీటి పథకం పనులు చేపట్టడంతో పాటు విజ్జేశ్వరం నుంచి గోదావరి జలాలను తీసుకొచ్చి నియోజకవర్గంలోని గ్రామాలకు కలుషిత రహిత తాగునీరు అందించే పనులు జరుగుతున్నాయన్నారు.

చిన్నపేట రాజీవ్ కాలనీతోపాటు పెదమామిడిపల్లిలో రూ.55 లక్షలు, దిగమర్రులో రూ.1.03 కోట్లు, కొత్తపేటలో రూ.48 లక్షలు, సగంచెరువులో రూ.55 లక్షలు, ఆగర్రులో రూ.69 లక్షలు, చింతపర్రులో రూ.1.23 కోట్లతో తాగునీటి సమస్యల పరిష్కారానికి పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దళితవాడల ప్రాంతాల్లో సమస్యలకు ప్రాధాన్యమిస్తూ పనిచేస్తున్నానని, ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. రాబోయే మూడేళ్లలోనూ ఇదే నిబద్ధతతో ప్రజలకు సేవలందిస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి మైలబత్తుల మిస్సమ్మను గెలిపించాలని మంత్రి కోరారు. కుటుంబ సభ్యుడిగా, ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యక్తిగా తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.



# బందరు కార్పొరేషన్ కూటమిదే

**- కూటమి పాలనలోనే అభివృద్ధి సాధ్యం**

**- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ**

**- నగరంలో కూటమి నాయకుల ప్రచార జోరు**

మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరేయడం తథ్యమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నగరంలోని 58, 60వ డివిజన్ల అభ్యర్థులు వడ్డీ చిరంజీవి, వల్లే సీతామహలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథ రావు, కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబిదాతో కలిసి శనివారం మంత్రి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హామీలను, చేసిన అభివృద్ధిని వివరించారు. పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు ప్రజల నుంచి చాలా మంచి స్పందన లభిస్తోందని, కూటమి అభ్యర్థులను అమూల్యమైన ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఘనమైన చరిత్ర కలిగిన మచిలీపట్నంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తరకటూరులో 200 ఎకరాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేశామన్నారు. వాటర్ ఫిల్ట్రేషన్ కోసం రూ.16 కోట్లు వెచ్చించి ప్రతిరోజూ మంచినీరు అందించేలా చర్యలు చేపట్టాము. భవిష్యత్తులో కృష్ణా నీటిని నేరుగా పంపింగ్ చేసి మచిలీపట్నానికి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. గతంలో నిలిచిపోయిన డ్రైనేజీ పనులను మళ్లీ గాడినపెట్టి, సుమారు రూ. 65 కోట్ల వ్యయంతో నూతన పనులు చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. నివాస స్థలాల కేటాయింపు, జి ప్లస్ 3 ఇళ్ల నిర్మాణం ద్వారా ప్రతి ఒక్కరికీ స్వగృహం కల్పించడమే తమ లక్ష్యం. అదేసమయంలో రోడ్లు డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తున్నాం. ఆక్రమణకు గురైన పార్కులను పునరుద్ధరించడంతో పాటు, సీఎస్ఆర్ ఫండ్స్, ఫీనిక్స్ సంస్థ సహకారంతో రూ. 1.5 నుండి 2 కోట్ల వ్యయంతో శ్మశానవాటికలను సుందరమైన పార్కులుగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ వద్ద ఇప్పటికే ఫైలాన్ పార్కును ఏర్పాటు చేసినట్లు మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

చైతన్యరథం

# కూటమి పాలనలో మున్సిపాలిటీలకు మహర్దశ

- జగన్ హయాంలో మొత్తం విధ్వంసమే
- వైసీపీ నేతలు ఏ ముఖంతో ఓట్లడుగుతారు?
- కూటమితో సమానంగానే, కొన్నిచోట్ల ఎక్కువగానే వేసి కూడా నామినేషన్లపై గొడ్డలిపార్టీ నాటకాలు
- మున్సిపాలిటీల సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రణాళికలు
- మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు



అమరావతి (చైతన్యరథం): సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నాలుగు మున్సిపాలిటీల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన అదనపు నామినేషన్ల గడువు శనివారం మధ్యాహ్నం 3:00 గంటలతో ముగిసిందని, వైసీపీ వారు ప్రచారం చేసుకున్నట్లు ఎక్కడా విపరీతంగా నామినేషన్లు దాఖలు కాలేదని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎన్నికల కమిషన్ వెల్లడించిన నివేదికను గమనిస్తే.. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వార్డుల్లో తెలుగుదేశం పార్టీతో సమానంగానే ఒకటి రెండు లేదా మహా అయితే 5% మేర మాత్రమే అదనపు నామినేషన్లు వచ్చాయన్నారు. తాము నామినేషన్లు వేయలేకపోయామని వైసీపీ నేతలు పక్కా ప్లాన్ ప్రకారం గొడవలు సృష్టిస్తూ నాటకాలాడుతున్నారు. రాష్ట్రంలోని 28 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల నుంచి ఎన్నికల కమిషన్ స్వయంగా నివేదికలు తెప్పించుకుని, నిజంగా హింస లేదా రాజకీయ ఒత్తిళ్ల వల్ల నామినేషన్లు వేయలేకపోయిన వారికే సమయం పొడిగించిన సంగతి అందరికీ తెలిసిందే. రాష్ట్రంలో అర్బన్ లోకల్ బాడీస్ విషయానికి వస్తే.. 17 కార్పొరేషన్లు, దాదాపు 100 పైచిలుకు మున్సిపాలిటీలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తాడేపల్లి, మంగళగిరి వంటి ప్రాంతాలను కార్పొరేషన్లుగా మార్చారు. కోర్టు పరిధిలో ఉన్న సుమారు 23 స్థానాలు మినహా మిగిలిన అన్ని చోట్లా ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు.

**జగన్ పాలనలో విధ్వంసమే**

సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా స్థానిక ఎన్నికలకు వెళ్లేటప్పుడు 'మేము ఇది చేశాం, మాకు మళ్లీ అవకాశం ఇవ్వండి' అని చెప్పుకుని ప్రజలను ఓట్లు అడుగుతుంది. కానీ ఈరోజు జగన్ ఏ మొహం పెట్టుకుని మున్సిపాలిటీల్లో ఓట్లు అడుగుతారు? ఐదేళ్ల పాలనలో మున్సిపాలిటీల్లో ఆయన చేసినదంతా తీవ్ర విధ్వంసమే. గతంలో నేపాల్‌లో భూకంపం వచ్చినప్పుడు కేవలం 15-20 సెకన్లలో అంతా అతలాకుతలమైపోయింది. మూడు నాలుగేళ్లు గడిచినా ఆ దేశం ఇప్పటికీ కోలుకోలేదు. ప్రస్తుతం మన రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిస్థితి కూడా అచ్చం అలాగే తయారైంది. జగన్ చేసిన మొదటి పెను విధ్వంసం ఏంటంటే.. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా పట్టణాలకు, పంచాయతీలకు రావాల్సిన అభివృద్ధి నిధులను పూర్తిగా తన పథకాల కోసం దారిమళ్లించుకున్నారు. మున్సిపాలిటీలకు కనీసం నయాపైసా ఇవ్వలేదు. ఫలితంగా మురుగు కాల్వల్లో చల్లడానికి బ్లీచింగ్ పౌడర్ కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలోకి మున్సిపాలిటీలు, పంచాయతీలను దిగజార్చారు. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంలో పట్టణాలకు మహర్దశ పట్టింది. మున్సిపల్ నిధులు కేటాయించడమే కాకుండా, కేంద్రం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి అమృత్, జల్ జీవన్ మిషన్, ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ) వంటి పథకాల ద్వారా పట్టణాల్లో అద్భుతమైన మౌలిక వసతులు కల్పించాం. కానీ ఐదేళ్ల పాలనలో జగన్ ఆ అభివృద్ధి మొత్తాన్ని సున్నా చేశారు. విధ్వంసం సృష్టించిన జగన్‌కు మరోసారి రాబోయే స్థానిక ఎన్నికల్లో పట్టణ ప్రజలే గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

**వైసీపీ పాలనలో మున్సిపాలిటీలు నిర్వీర్యం**

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రజలపై మోయలేని పన్నుల భారం మోపారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అరాచకాలు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) నుంచి స్థానిక సంస్థల కోసం వచ్చిన వందల కోట్ల రూపాయల నిధులను జగన్ ప్రభుత్వం తన ఇతర అవసరాల కోసం దారిమళ్లించింది. మున్సిపాలిటీలకు రూపాయి కూడా విదల్చలేదు. ఈ ఘోరాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వమే స్వయంగా స్థానిక సంస్థల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక ముఖ్యమంత్రి చేసిన తప్పుల వల్ల రాష్ట్ర పరపతి ఢిల్లీ స్థాయిలో ఎలా దెబ్బతిందో ప్రజలు గమనించాలి. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో తీసుకెళ్తుంది. నాడు పట్టణాలు, నగరాల్లో పేదలు, కార్మికుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు పెడితే జగన్ అధికారంలోకి రాగానే కక్షగట్టి వాటిని మూసేసి పేదల కడుపు కొట్టారు. తర్వాత మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రోజుకు 2 లక్షల మందికి పైగా నాణ్యమైన భోజనం పెడుతోందని అశోక్‌బాబు వివరించారు.

**జగన్ హయాంలో చెత్తకుప్పల్లా మున్సిపాలిటీలు**

2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం పట్టణాలు, పల్లెలు, మురికివాడల్లో ఏకంగా 25,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేసింది. కేంద్ర సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 69 లక్షల ఎల్ఈడీ లైట్లు అమర్చి రికార్డు సృష్టించాం. జగన్ పాలనలో మున్సిపాలిటీల అభివృద్ధికి ఏడాదికి కనీసం రూ.7,000 కోట్లకు మించి కేటాయించలేదు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీల బాగు కోసం ఏకంగా రూ.14,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. నాడు అమరావతి అభివృద్ధిలో భాగంగా విజయవాడ, గుంటూరు నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం కేంద్రం ఇచ్చిన రూ.1,000 కోట్లను జగన్ ప్రభుత్వం ఆపేయడంతో ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థ పనులు వదిలేసి వెళ్లిపోయింది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఇప్పుడు మళ్లీ బాధ్యత తీసుకుని ఆ పనులను పూర్తి చేస్తున్నాం. పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం ముఖ్యం. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం 'చెత్త మీద పన్ను' వేసి అసలైన చెత్త ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. రూ.200 కోట్లకు పైగా వసూలు చేశారు, కానీ ఎక్కడా రూపాయికి రశీదు ఇవ్వలేదు. ఆ రూ.200 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అంతేకాకుండా, గతంలో అద్దె ఆధారంగా ఉన్న ఇంటి పన్ను విధానాన్ని మార్చి, కేంద్రం వద్ద అప్పులు తెచ్చుకోవడం కోసం భూమి విలువల ఆధారంగా మార్చేయటంతో ఇంటిపన్ను మూడింతలు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. నాడు కేంద్రానికి జగన్ ఇచ్చిన లిఖితపూర్వక హామీ వల్ల ఆ భారాన్ని ఒక్కసారిగా రద్దు చేయలేని పరిస్థితి తెచ్చారని అశోక్‌బాబు విమర్శించారు. జగన్ పాలనలో మున్సిపాలిటీలన్నీ డ్రైనేజీ లీకేజీలు, పేరుకుపోయిన చెత్త, దోమలతో నరకప్రాయంగా మారాయి. ఆ విధ్వంసం నుంచి పట్టణాలను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం రాగానే రూ.2,500 కోట్లతో 6,000 కిలోమీటర్ల రోడ్లను బాగు చేశాం. మున్సిపాలిటీల పరిధిలోని కాలనీల్లో గత పాలకులు ఫీజులు వసూలు చేసి రోడ్లు వేయకపోతే, మా ప్రభుత్వం 883 కిలోమీటర్ల అంతర్గత సీసీ రోడ్లను పూర్తి చేసింది. గత ప్రభుత్వం కేంద్ర పథకాల మ్యాచింగ్ గ్రాంట్లు చెల్లించకపోవడంతో ఆగిపోయిన అమృత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా నిధులను వెంటనే విడుదల చేశాం. దీంతో రాష్ట్రానికి దాదాపు రూ.16,000 కోట్ల విలువైన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చి ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందబోతోంది. కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయకుండా కాగితాలకే పరిమితం చేసిన చరిత్ర జగన్‌ది అయితే, కేటాయింపులను నూరుశాతం ఖర్చు చేసి పట్టణాలను బాగు చేస్తున్న చరిత్ర చంద్రబాబుదని అశోక్‌బాబు తెలిపారు.

**మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కే లేదు**

వైసీపీ ఐదేళ్ల అస్తవ్యస్త పాలనలో పట్టణాల్లోని పేదలు, మధ్యతరగతి ప్రజలు, మురికివాడల ప్రజలు పడ్డ నరకయాతన వర్ణనాతీతమని అశోక్ బాబు మండిపడ్డారు. పట్టణ ప్రజలకు ఏనాడూ సౌకర్యాలు కల్పించని జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు వేస్తారని ఆయన నిలదీశారు. విజయవాడ నగరానికి ఐదేళ్ల వైసీపీ హయాంలో చేసిన మంచి పని ఒక్కటికూడా లేదు. మున్సిపాలిటీల్లో చిన్న చిన్న ఇళ్లల్లో, స్లమ్ ఏరియాల్లో నివసించే నిరుపేదలు వైసీపీ హయాంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 'పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి నేను ఇది చేశాను' అని చెప్పుకోవడానికి జగన్ మేనిఫెస్టోలో ఒక్కటంటే ఒక్క అంశమైనా ఉందా? పేదలకు సెంటు స్థలం, 30 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి జగన్ ప్రభుత్వం భారీ మోసానికి తెరలేపింది. పనికిరాని భూములు, 5-6 అడుగుల మేర ముంపునకు గురయ్యే లోతట్టు భూములను ల్యాండ్ అక్విజిషన్ పేరుతో సేకరించి దాదాపు రూ.6,000 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఉచితంగా ఇసుక, ఐరన్, సిమెంట్ ఇస్తామని కాంట్రాక్టర్లకు నమ్మబలికి చివరికి బిల్లులు ఎగ్గొట్టి లబ్ధిదారులను నిలువునా మోసం చేశారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, తిరుపతి వంటి పెద్ద కార్పొరేషన్లకు సొంత ఆదాయ వనరులు ఉండటంతో నెట్టుకొచ్చాయి. కానీ చిన్న మున్సిపాలిటీలు నిధులు లేక, డ్రైనేజీ వ్యవస్థలు పాడై, దోమలు, రోగాలతో అల్లాడిపోయాయి. తెలుగుదేశం పార్టీ తరపున మేము ఈ ఎన్నికల్లో ప్రజల ముందుకు సగర్వంగా వెళ్లి చేసిన పనులను చెప్పుకోగలం. పేదల కడుపు నింపడానికి 269 అన్న క్యాంటీన్లు నడుపుతున్నాం. వీధుల్లో వెలుగులు నింపడానికి 69 లక్షల ఎల్ఈడీ లైట్లు వేశాం. సమర్థవంతమైన వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా ఒకప్పుడు మూడు నాలుగు రోజులకు ఒకసారి వచ్చే మంచినీటిని, అవసరమైన పట్టణాల్లో రోజుకు 8 నుంచి 10 గంటల పాటు సరఫరా చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో వేల కోట్ల విలువైన అమృత్, జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేశాం. మనుషులతో చెత్త తోయించే పద్ధతి మారాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం 2,000 బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్స్‌ను రంగంలోకి దించాం. జగన్ కేవలం పార్టీ ప్రచారం కోసం బియ్యం వ్యాన్లు కొంటే, నేడు ఆ బ్యాటరీ వాహనాలు రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడుతున్నాయి. జగన్ పాలనకు భిన్నంగా.. మా ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు పూర్తి రక్షణ కల్పిస్తోంది. విధుల్లో ప్రమాదవశాత్తూ ఎవరైనా మరణిస్తే రూ.1 కోటి ప్రమాద బీమా (ఇన్సూరెన్స్), గాయపడితే రూ.25 లక్షల సహాయం అందిస్తున్నాం. కార్మికుల భద్రత కోసం చేతి గ్లౌజులు, ఆధునిక రక్షణ పరికరాలను సమకూరుస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అశోక్‌బాబు చెప్పారు.

**లక్షలాది టిడ్కో ఇళ్లను శిథిలావస్థకు చేర్చిన పాపం వైసీపీదే**

వైసీపీ ఐదేళ్ల పాలనలో పట్టణాలు, మున్సిపాలిటీలను సర్వనాశనం చేసి, పేదల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్నిటికంటే దౌర్భాగ్యమైన అంశం టిడ్కో ఇళ్ల వ్యవహారం. గత టీడీపీ ప్రభుత్వం పేదల కోసం లక్షలాది సకల సౌకర్యాలతో కూడిన టిడ్కో ఇళ్లను నిర్మించి, పదవీకాలం ఆఖరి నెలల్లో గృహప్రవేశాలు కూడా చేయించింది. కానీ అధికారంలోకి వచ్చిన జగన్, కక్షగట్టి ఆ ఇళ్ల కేటాయింపులను నిలిపివేశారు. ఆయన హయాంలో ఆఖరి రోజు వరకు ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదు. ఫలితంగా తలుపులు, కిటికీలు ఊడిపోయి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. నేడు కూటమి ప్రభుత్వం ఆ ఇళ్లన్నింటినీ మరమ్మతులు చేసి పేదలకు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసింది. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో 3 సెంట్లు కేటాయించడమే కాకుండా, కేంద్రంతో మాట్లాడి లక్షలాది పక్కా ఇళ్లను మంజూరు చేయిస్తోంది. విజయవాడ, మంగళగిరి ప్రాంతాల్లో దాదాపు 30 ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న 60 వేల మంది నిరుపేదలకు, దాదాపు రూ.60,000 కోట్ల మార్కెట్ విలువైన ఆస్తులపై సర్వహక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశాం. విజయవాడ బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పట్టాలు ఇస్తున్నప్పుడు పేదల కళ్లల్లో కనిపించిన ఆనందం వెలకట్టలేనిది. 'రెండు కోట్ల విలువైన ఈ ఆస్తిని అమ్ముకోను.. నా బిడ్డల భవిష్యత్తు కోసం దాచుకుంటాను' అని ఒక పేద మహిళ చెప్పిన మాటలు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అశోక్‌బాబు అన్నారు.

**పట్టణాల అభివృద్ధికి కూటమి కృషి**

మున్సిపాలిటీల్లో సమస్యల పరిష్కారం సులువైన విషయం కాదు. డ్రైనేజీ నెట్‌వర్క్‌లు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించాలి. జగన్ వదిలేసి వెళ్లిన మిలియన్ల టన్నుల చెత్తను క్లియర్ చేస్తూ, వేస్ట్-టు-ఎనర్జీ, ఎరువుల తయారీ ప్రాసెసింగ్ కేంద్రాలను పునరుద్ధరించాం. రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెల మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వయంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో సోలార్ విద్యుత్ వాడకం పెరిగి లక్షలాది కుటుంబాలకు కరెంట్ బిల్లుల భారం తగ్గింది. మధ్యతరగతి ప్రజలకు నెలకు దాదాపు రూ.2,500 వరకు ఆదా అవుతోంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలను అందిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నాం. బటన్లు నొక్కామని చెప్పుకోవడం తప్ప అర్హులైన వేలాది మందికి పథకాలు ఎగ్గొట్టిన చరిత్ర జగన్‌ది. మున్సిపల్ ఎన్నికల వేళ వైసీపీ వాళ్లకే టీడీపీ కండువాలు కప్పించి, నామినేషన్ పత్రాలు చించివేసి, దొంగ వీడియోలు చిత్రీకరించి మీడియాలో ప్రచారం చేయించిన ఘనుడు జగన్. ఇలాంటి క్రిమినల్ ఆలోచనలతో సుప్రీంకోర్టుకు వెళ్లి టీడీపీ రౌడీయిజం చేస్తోందని అబద్ధాలు చెప్పారు. ఈ నెల 27న సుప్రీంకోర్టు విచారణలో వైసీపీ బండారం మొత్తం బయటపడటం ఖాయం. కనీసం కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లెలిని గౌరవించని, చెల్లి పెళ్లికి ఇల్లు కూడా ఇవ్వని వ్యక్తి ప్రజా జీవితంలో ఉంటూ రాష్ట్రాన్ని, ప్రజలను ఎలా కాపాడతారని మహిళా లోకం ప్రశ్నిస్తోంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కాకినాడ, చివరకు సొంత జిల్లా కడప కార్పొరేషన్లలో ఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారో ఒక్క పేజీ నివేదిక రూపంలో చూపించగలరా? వారు చెప్పుకోవడానికి ఒక్క పనీ లేదు. అదే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడానికి పేజీలు కూడా సరిపోవు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో సీట్ల సర్దుబాట్లు పూర్తయ్యాయి. త్వరలోనే జాబితా విడుదల చేసి పూర్తిస్థాయి ప్రచారంలోకి వెళ్తున్నాం. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు సహకరిస్తూ, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అశోక్‌బాబు కోరారు.

# తుపాను ముప్పుపై అప్రమత్తం...
# మత్స్యకారుల ప్రాణరక్షణే ప్రథమ ప్రాధాన్యం

- సముద్రంలో ఉన్న 91 ఫిషింగ్ బోట్లను సురక్షితంగా తీరానికి చేర్చేందుకు చర్యలు చేపట్టాలి
- తీరప్రాంత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, నిరంతర పర్యవేక్షణ
- మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దు
- రైతులు పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
- వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సన్నద్ధంగా ఉండాలి
- మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్‌తో పరిస్థితిని సమీక్షించిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన బలమైన అల్పపీడనం తుపానుగా మారే అవకాశమున్న నేపథ్యంలో రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. తుపాను ప్రభావంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు శనివారం మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి తుపాను ప్రభావం, సముద్రంలో ఉన్న మత్స్యకార బోట్ల పరిస్థితి, తీరప్రాంత జిల్లాల్లో చేపట్టిన ముందస్తు చర్యలపై మంత్రి సమీక్షించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ నెల 26 నాటికి తుపాను ఏర్పడి, 28 నాటికి ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే అవకాశమున్న నేపథ్యంలో అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం 5 గంటల నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 30,043 మత్స్యకార బోట్లలో 29,952 బోట్లు హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో సురక్షితంగా ఉండగా, మరో 91 బోట్లు సముద్రంలో ఉన్నట్లు మంత్రికి అధికారులు వివరించారు. వీటిలో విశాఖపట్నం జిల్లాలో 37, అనకాపల్లిలో 1, కాకినాడలో 1, కృష్ణా జిల్లాలో 20, బాపట్ల జిల్లాలో 32 బోట్లు ఉన్నట్లు తెలిపారు. సముద్రంలో ఉన్న 91 బోట్లలో 72 మెకనైజ్డ్, 19 మోటరైజ్డ్ బోట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ బోట్లన్నీ వీలైనంత త్వరగా సురక్షితంగా తీరానికి చేరుకునేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మత్స్యకార సంఘాలు, బోటు యజమానులు, హార్బర్ అధికారులు, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సముద్రంలో ఉన్న ప్రతి బోటు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

### మత్స్యకారులు తీరానికి చేరుకోవాలి

ఆంధ్రప్రదేశ్‌కు 1,053 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ఉందని, రాష్ట్రంలోని 12 తీరప్రాంత జిల్లాల పరిధిలో 555 సముద్ర మత్స్యకార గ్రామాలు, 350 చేపల ల్యాండింగ్ కేంద్రాలు, ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరూ తమ పడవలతో తక్షణమే సురక్షితంగా తీరానికి చేరుకోవాలని వాతావరణ శాఖ సూచిందన్నారు. రాష్ట్రంలోని అన్ని తీరప్రాంత జిల్లాల్లో జిల్లా మత్స్యశాఖ అధికారులు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రికి కమిషనర్ రామశంకర్ నాయక్ వివరించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, తీరప్రాంత గ్రామాల్లో తుపాను హెచ్చరికలపై విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, తదితర తీరప్రాంత జిల్లాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సముద్రంలో అలల ఉధృతి, బలమైన గాలుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని బోట్లు, వలలు, ఇతర మత్స్యకార సామగ్రిని సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

మరోవైపు తుపాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున రైతులు కూడా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ముఖ్యంగా కోత దశకు చేరుకున్న పంటలు, కోసిన ధాన్యం, ఉద్యాన పంటలు దెబ్బతినకుండా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలు సిద్ధం చేసుకోవాలని, ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకోవాలని, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలు నేల వాలకుండా అవసరమైన ఆధారాలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆక్వా రైతులు చెరువుల గట్లు, నీటి పారుదల వ్యవస్థలు, విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖల క్షేత్రస్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు రైతులు, మత్స్యకారులకు చేరవేయాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదని, మత్స్యకారులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. తుపాను ముప్పు పూర్తిగా తొలగే వరకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి రైతులు, మత్స్యకారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

# పక్క రాష్ట్రాలు సైతం మెచ్చుకునేలా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ పనితీరు

- ఎల్ నినో ప్రభావంతో దేశం మొత్తం తీవ్ర విద్యుత్ కొరత
- మన రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నం
- సీఎం చంద్రబాబు ముందుచూపుతో తప్పిన కరెంటు కష్టాలు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)




అమరావతి (చైతన్యరథం): సూపర్ ఎల్ నినో ప్రభావంతో దేశం మొత్తం తీవ్ర విద్యుత్ కొరత ఎదుర్కొంటున్న మన రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు అంతంత మాత్రమేనన్నారు. సమర్థవంతమైన పాలన, పునరుత్పాదక ఇందన రంగంలో సాధించిన ప్రగతే దీనికి కారణమని స్పష్టం చేశారు. పక్క రాష్ట్రాలు సైతం మెచ్చుకునేలా మన రాష్ట్ర విద్యుత వ్యవస్థ పనితీరు ఉందంటే అందుకు సీఎం చంద్రబాబు విధానాలే కారణమన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసి, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగానికి పూడ్చలేని నష్టం జరిగింది. ఆనాడు వైసీపీ చేసిన పాపాలను కప్పిపుచ్చుకోనేందుకు అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం, ముందస్తు ప్రణాళికలు, సమర్థవంతమైన నిర్వహణ కారణంగానే రాష్ట్రంలో ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తున్నాం. 'సూపర్ ఎల్ నినో' ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు, ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 25 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది గరిష్ఠంగా 296 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. కూటమి ప్రభుత్వం ముందుచూపుతో పునరుత్పాధక ఇందన రంగాలపై దృష్టి పెట్టింది. ఈ రంగంలో రూ. 6 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడులు సామాన్య విషయం కాదు. పేదలకు ఆసరాగా నిలిచేందుకు ఎస్సీ, ఎస్టీ వర్గాలు, కుటీర, చేనేత వర్గాలు, సెలూన్ షాపులకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో విద్యుత్ రంగానికి ఏకంగా రూ. 1.29 లక్షల కోట్ల భారీ నష్టం వాటిల్లింది. పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు ఆలస్యం కారణంగా రోజుకు అదనంగా రావాల్సిన 720 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రం కోల్పోతోంది. నాడు వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలే నేడు శాపంగా మారాయని శనివారం ఒక ప్రకటనలో ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి

- మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- కూటమి అభ్యర్థుల తరపున మంత్రి ప్రచారం



నిడదవోలు: (చైతన్యరథం): స్థానిక సంస్థలు బలోపేతం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని 1,2,3,4 వార్డుల్లో శనివారం స్థానిక టీడీపీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ అభ్యర్థి మురాల జ్యోతి, కూటమి అభ్యర్థులతో కలిసి మంత్రి దుర్గేష్ ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులు గోపిరెడ్డి శ్రీనివాస్(జనసేన), దేవల్ల సత్య శైలజ(టీడీపీ), గుడ్ల వెంకట నారాయణ(టీడీపీ), తోపరాల కళ్యాణ్ చక్రవర్తి(జనసేన) తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పట్టణ ప్రజలను మంత్రి ఆత్మీయంగా పలకరించారు. ప్రజలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఛైర్ పర్సన్ అభ్యర్థిని, పోటీ చేసే వార్డు అభ్యర్థులను స్థానికులకు మంత్రి పరిచయం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో రెండున్నరేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకించి నిడదవోలులో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కూటమికి ఓటు వేయాలని కోరారు. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని..ఎన్నికల్లో కూటమిని ఆశీర్వదించాలని కోరారు.

# మచిలీపట్నంలో వైసీపీకి షాక్

- 200 మంది టీడీపీలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొల్లు

మచిలీపట్నం (చైతన్యరథం): మాజీ మంత్రి, కృష్ణా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని నాని సొంత నియోజకవర్గం మచిలీపట్నంలో భారీ షాక్ తగిలింది. నియోజకవర్గ పరిధిలోని తాళ్లపాలెం గ్రామం నుంచి దాదాపు 200 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాళ్లపాలెం గ్రామానికి చెందిన వాలిశెట్టి రవిశంకర్, జొన్నల పెద్ద పుల్లయ్య, జొన్నల రామ్మోహనరావు, గంజాల ఉయ్యూరు, కోమట్ల స్వామి రెడ్డి, కోమట్ల ముత్యాల రెడ్డి, మల్లె రాజు, దొంపాటి వసంతరావు, పసుపులేటి గణేష్, కందాల శ్రీధర్, కందాల అశోక్, మైలపల్లి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ బీసీ నాయకుడు కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, పలువురు నాయకులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# జగన్ సెల్ఫ్‌గోల్!

- సానుభూతి కోసం ప్రయత్నిస్తే బయటపడ్డ కుట్ర కోణం
- గతంలో షర్మిలకు జగన్ రాసిన లేఖను బయటపెట్టిన వైసీపీ
- భద్రతా కారణాలతోనే యలహంక ప్యాలెస్‌లో మేనకోడలి పెళ్లికి అంగీకరించలేదని సాకులు
- ఉమ్మడి ఆస్తిని 'నా ఇల్లు' అని పదేపదే చెప్పటంలోనే వెల్లడయిన ఎత్తుగడ
- చెల్లెలి వాటాను కబ్జా చేసే పన్నాగం బట్టబయలు

అమరావతి (చైతన్యరథం): శత్రువులు సైతం శుభకార్యానికి సహకరిస్తారు.. కానీ జగన్ మాత్రం సొంత మేనకోడలి వివాహానికే అడ్డుపడుతున్నారు.. ఈ విమర్శల నేపథ్యంలో గతంలో చెల్లెలు షర్మిళకు ఆయన రాసిన లేఖను బయటపెట్టి వైసీపీ సెల్ఫ్‌గోల్ వేసుకుంది. కేవలం భద్రతా కారణాలతోనే బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో షర్మిల కుమార్తె వివాహానికి తాను అంగీకరించటం లేదని ఆ లేఖద్వారా చెప్పి సానుభూతి కోసం జగన్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఉమ్మడి ఆస్తి మొత్తాన్ని కాజేసే జగన్ కుట్ర ఆ లేఖ ద్వారా వెల్లడయింది. చెల్లెలికి రాసిన లేఖలో భద్రత, వ్యక్తిగత గోప్యత అంశాలను తెరపైకి తెచ్చినప్పటికీ, ప్రతి వాక్యంలోనూ బెంగళూరులోని నా నివాసంలోనే.. ఇది నా ఇల్లు.. నేను, నా కుటుంబం ఇక్కడ సురక్షితంగా ఉండాలనుకుంటున్నాను అంటూ పదే పదే నొక్కి చెప్పడం వెనుక జగన్ ప్రమాదకరమైన ఎత్తుగడ తేటతెల్లమయింది. ఉమ్మడి కుటుంబ ఆస్తిగా ఉండి, మొత్తం 20 ఎకరాల్లో పది ఎకరాల స్థలంలో షర్మిలకు సైతం విడిగా ఇల్లు, సర్వెంట్ క్వార్టర్స్‌తో చట్టబద్ధమైన వాటా ఉన్న ప్రాంగణాన్ని.. పూర్తిగా తన ఒక్కడి సొంత నివాసం గా ముద్ర వేసేందుకే జగన్ ఈ లేఖను అస్త్రంగా మలచుకున్నారని బాహాటంగా చర్చ సాగుతోంది.

గత ఏడేళ్లుగా ఇరు కుటుంబాల మధ్య ఎన్నో విభేదాలు, పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ మేనకోడలు జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూనే.. తన బెంగళూరు నివాస ప్రాంగణంలో పెళ్లి నిర్వహించడాన్ని ససేమిరా అంగీకరించబోనని జగన్ తెగేసి చెప్పడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నెల 9న రాసిన సంతకం చేసిన ఆ లేఖలో జగన్ ప్రధానంగా భద్రత, వ్యక్తిగత గోప్యత అనే అంశాలనే రక్షణ కవచంగా చేసుకున్నారు. తాను ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నందున.. పెళ్లి వంటి కార్యక్రమానికి క్యాటరింగ్ సిబ్బంది, పూల డెకరేటర్లు, ఈవెంట్ మేనేజర్లు, ఫొటోగ్రాఫర్లతో పాటు వందలాది మంది అపరిచితులు ప్రాంగణంలోకి వస్తారని పేర్కొన్నారు. ఇంతమంది రాకపోకల వల్ల తన భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లడమే కాకుండా, ప్యాలెస్ పరిసరాల వీడియోలు, ఫొటోలు బయటకు వెళతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో, యెలహంక ప్రాంతంలో 20 ఎకరాల్లో ఉన్న ఈ భారీ ప్యాలెస్‌లోనే గతంలో వైఎస్ షర్మిల తన భర్త బ్రదర్ అనిల్, పిల్లలతో నివసించేది. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు అప్పుడప్పుడు వచ్చేవారు. తండ్రి పోయిన తర్వాత అన్నను నమ్మిన షర్మిల, ఆయన కోసం పాదయాత్ర చేసింది. కానీ అవసరం తీరాక... అదే అన్న తనను నట్టేట ముంచాడని ఆలస్యంగా గ్రహించింది. ఆఖరికి కన్న కూతురి పెళ్లిని కూడా తన సొంత వాటాలో చేసుకోలేక, ముద్రించిన ఆహ్వాన పత్రికను చేతిలో పట్టుకుని అవమాన భారంతో తిరుగుతోంది.

యలహంక ప్యాలెస్‌లో షర్మిలకు వాటా ఉందని వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉన్నప్పుడు చెప్పారని వైఎస్ విజయమ్మే స్వయంగా అఫిడవిట్ ద్వారా స్పష్టంగా తెలిపితే.. ఆ ఆస్తిని 'నా ఇల్లు' అని జగన్ లేఖలో ప్రస్తావించటం చూస్తుంటే ఉమ్మడి ఆస్తిని కొట్టేయాలనే కుట్ర కనిపిస్తోంది. బెంగళూరు, హైదరాబాద్ ప్యాలెస్‌లు రెండూ తనవే అని చెప్పి, ఆఖరికి సొంత చెల్లికి దక్కాల్సిన వాటాను కూడా కొట్టేయాలనే జగన్ పన్నాగం బట్టబయలయింది.

ప్రస్తుతం జగన్ సతీమణి వైఎస్ భారతి తల్లి పేరుతో ఉన్న యలహంక ప్యాలెస్‌ను గుట్టుచప్పుడు కాకుండా జగన్ కుమార్తెల పేర్ల మీదకు శాశ్వతంగా బదిలీ చేయించేందుకు అంతర్గతంగా రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చెల్లెలికి దక్కాల్సిన న్యాయబద్ధమైన వాటాను పూర్తిగా కాజేసి, ఆ మొత్తం ప్యాలెస్‌పై సర్వాధికారాలు తమ కుమార్తెలకే దక్కేలా చేయడమే లక్ష్యంగా తాడేపల్లి వ్యూహకర్తలు ఈ స్కెచ్ గీశారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఈ కుట్రలో భాగంగానే మేనకోడలు అంజలి వివాహాన్ని యలహంక ప్రాంగణంలో జరగకుండా జగన్ అన్ని రకాలుగా అడ్డుపడుతున్నారన్న అనుమానాలు బలపడుతున్నాయి. అక్కడ గనుక ఈ వివాహ వేడుక అట్టహాసంగా జరిగితే.. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది బంధువులు, వీఐపీలు, అతిథులు తరలివస్తారని, దాంతో ఆ ప్యాలెస్ షర్మిల వాటాగా సమాజంలో బలమైన అధికారిక గుర్తింపును పొందుతుందని జగన్ భావిస్తున్నట్లు చెప్తున్నారు. ఒక్కసారి




సమాజం దృష్టిలో అది షర్మిల నివాసంగా స్థిరపడితే, భవిష్యత్తులో ఆ ప్యాలెస్‌ను సైలెంట్‌గా తమ కుటుంబం పేరిట రాయించుకుని కాజేయడం అసాధ్యమవుతుందన్న దురుద్దేశంతోనే భద్రతా కారణాలను జగన్ తెరపైకి తెచ్చారనేది స్పష్టమవుతోంది.

ఆస్తుల పంపకాల విషయంలో ఇప్పటికే తల్లి విజయమ్మను, చెల్లెలు షర్మిలను కోర్టుల చుట్టూ తిప్పుతూ ఎన్‌సీఎల్‌టీ వరకు వివాదాన్ని తీసుకెళ్లిన జగన్.. ఇప్పుడు మేనకోడలి జీవితంలో అత్యంత ప్రధానమైన పెళ్లి వేదికను కూడా ఆస్తి కబ్జా ఎత్తుగడలకు వేదికగా మార్చడం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఆ లేఖలో చెల్లెలు, మేనకోడలిపై కపట ప్రేమను ఒలకబోస్తూనే, తెరవెనుక ఉమ్మడి ఆస్తిని ఏకపక్షంగా తనదిగా ప్రకటించుకోవాలని చూడటం జగన్ కపట బుద్ధికి నిదర్శనం. రక్తసంబంధాన్ని కాలరాసి, ఆస్తుల కోసం సొంత చెల్లెలి హక్కులకే ఎసరు పెట్టేలా సాగుతున్న ఈ యలహంక వివాదం.. వైఎస్సార్ అభిమానులను సైతం విస్మయానికి గురిచేస్తోంది.

మీడియా కథనాలకు చెక్ పెట్టేందుకు అంటూ వైసీపీ ఈ లేఖను బయటపెట్టినప్పటికీ, ఇది అంతిమంగా జగన్‌కే భారీ సెల్ఫ్ గోల్‌గా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆస్తిగా నిర్మితమై, షర్మిలకు సైతం వాటా ఉన్న బెంగళూరు నివాసంలో.. కూతురి పెళ్లి చేసుకుంటానంటే రక్షణ సాకులతో అడ్డుకోవడమే కాకుండా, సొంత చెల్లెలికి రాసిన ప్రైవేట్ లేఖను పార్టీ వేదికల ద్వారా బహిర్గతం చేయడం రాజకీయ సంస్కారమా అనే ప్రశ్నలు వస్తున్నాయి.

# వంద గొడ్లను తిన్న రాబందు సత్య వచనాలా?

వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ రెడ్డి తన భజన మీడియా సంస్థల ప్రతినిధులతో దాదాపు 2.30 గంటల సేపు మాట్లాడారు. మరో రెండేళ్లలో తాను అధికారంలోకి వస్తున్నానని, సీఎం చంద్రబాబు, ఎస్ఈసీ పునేఠా, డీజీపీ హరీశ్‌గుప్తా, డీఐజీలు, కలెక్టర్ల తాట తీస్తానని, చట్టపరంగా చర్యలు తీసుకుంటానని జగన్ మరోసారి బెదిరింపులకు దిగడం హాస్యాస్పదం. స్థానిక సంస్థల ఎన్నికల్లో హింస, బెదిరింపులు చూశాక అరాచక ఆంధ్రప్రదేశ్ కాక మరేమిటని, తమ హయాంలో ఎక్కడైనా ఇలాంటి ఘటన ఒక్కటైనా జరిగిందా అని, తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు కరడుగట్టిన అభిమాని నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ ఎస్ఈసీగా ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే... ప్రశాంతంగా నామినేషన్లను స్వీకరించి, ప్రజాస్వామ్యయుతంగా 86 శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం సాధించామంటూ జగన్ రెడ్డి చెప్పిన అబద్ధాలు విన్న ప్రజలు అసలు జగన్ అనే వ్యక్తి మనిషి జన్మ ఎలా ఎత్తాడంటూ ప్రశ్నించుకుంటున్నారు. శవాల గుట్టల మీదుగా సింహాసనం ఎక్కగలడు... మన కళ్లలోకి చూస్తూ తడబడకుండా లక్ష అబద్ధాలు ఆడగలడు... మన తలమీద నిలబడి మీ సేవకుణ్ణి అనగలడు, మన ఇల్లు గుల్ల చేస్తూ మీ ఇంటికి కాపలా వున్నాను అనగలడు, చేతికి, నోటికి సంకెళ్లు వేసి మీరు ఎంత స్వేచ్ఛగా వున్నారో చూడండని చెప్పగలడు. మన కొంపకు నిప్పు పెట్టి చలిమంట వేశాను అని చెప్పగలడు మాయల ఫకీర్ జగన్.

## వైసీపీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందన్న ఉక్రోషం!

ఫ్యాను రెక్కలు విరిగాయి. అది తిరిగే పరిస్థితి లేదన్న భయం జగన్ రెడ్డిని వణికిస్తోంది. ఆయన వెన్నులో భయం మెదడుకు పాకి చికిత్సకు లొంగని వ్యాధితో బాధపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి పరాభవం తప్పదని తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో వున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందన్న ఉక్రోషంతో సహనం కోల్పోయి అసహనంతో అందరినీ తాట తీస్తానంటూ అక్కసుతో, ఆక్రందన, ఆక్రోశం వెళ్లగక్కుతూ ఆర్తనాదాలు చేస్తున్నారు. ఆయన పిచ్చి పీక్స్‌కు చేరింది. ఆయనలో నిరాశ, నిస్పృహ పరాకాష్ఠకు చేరాయి. ఏమీ చెయ్యలేక లేక చేతులెత్తేసి జనం దృష్టి మళ్లించేందుకు వికృత రాజకీయాలు చేస్తున్నారు. జగన్‌ది అనైతిక, అప్రజాస్వామిక చరిత్ర. జనాన్ని పీడించి జనం చేతిలో చావుదెబ్బ తిన్న తర్వాత కూడా ఆయనలో మార్పు రావడం లేదు. ప్రతిపక్ష హోదా కూడా దక్కనంతగా ప్రజలు తిరస్కరించినా తన బుద్ధి మార్చుకోవడం లేదు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజాస్వామ్య సంప్రదాయాలను, నైతికతను సర్వనాశనం చేసిన జగన్ రెడ్డిని జనం బండకేసి బాదిన తర్వాత కూడా డాంభికాలు పలకడం హాస్యాస్పదం. జగన్ రెడ్డి ఎన్ని అడ్డమైన అబద్ధాలు చెప్పినా వృథా ప్రయాసే. ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా మళ్లీ అధికారం దక్కడం కల్ల. జగన్ రెడ్డి ముగిసిన అధ్యాయం. ఒక సారి కాలం కలిసి వచ్చి నీ అబద్ధాలు నమ్మి ఒకసారి అధికారం ఇచ్చారు ప్రజలు. నీ అబద్దాలు నమ్మి మరోసారి అధికారం ఇస్తారని ఆత్రుత పడుతున్నావు. అది జరిగేది కాదు. తాట తీస్తాను అంటూ వీరంగాలు వేస్తున్నాడు. కానీ 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎవరి నార తీసారో జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. కూటమి ప్రభుత్వ అభివృద్ధి-వాస్తవ జన సంక్షేమంతో ప్రజాభీతి పెరిగిపోయి అందులో నుంచి ప్రకోపిస్తున్న పైత్యంతో ఆయన వికృత రూపాన్ని బయటపెడుతున్నాయి. అందుకే వైసీపీ అంటే యముడు-సైశీధవుడు-పిశాచి అంటున్నారు ప్రజలు.

## కరుడు గట్టిన ఫ్యాక్షనిస్టు, ఫాసిస్టు నీతి మాలిన రాజకీయాలు!

తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు కరడుగట్టిన అభిమాని నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ ఎస్ఈసీగా ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రశాంతంగా నామినేషన్లను స్వీకరించి ప్రజాస్వామ్యయుతంగా 86 శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం సాధించామంటూ జగన్ రెడ్డి చెప్పడం చూస్తే చీమకు కూడా అపకారం చెయ్యని సాధుజీవిని అంటూ మేక తోలు కప్పుకొన్న తోడేలు ఒకటి అమాయకపు ముఖం పెట్టిందట. ఆ చందంగానే చావు తెలివితేటల్లో తోడేలును మించిపోయిన జగన్ రెడ్డి తమ హయాంలో ఎక్కడైనా ఇలాంటి ఘటన ఒక్కటైనా జరిగిందా అని చెప్పడానికి సిగ్గుండాలి. ఆయన హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి శిలువ వేసి, రాక్షసపాలనే నయం అనుకునేలా పాలన సాగించిన తాడేపల్లి ప్రభువుకు ఇప్పుడు ఉన్నట్టుండి ధర్మం, న్యాయం, ప్రజాస్వామ్యం గుర్తుకు రావడం హాస్యాస్పదం. ఏపీలో ప్రజాస్వామ్యం బతికే ఉందా అన్న అనుమానం అయ్యవారికి ఇప్పుడు తన్నుకొచ్చింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా అంటూ వీరంగాలు వేసాడు. ఎన్నికల్లో నైతిక విలువలను, ప్రజాస్వామ్య సూత్రాలను అడుసులో తొక్కి నిరంకుశ పాలన చేసిన ఫాసిస్ట్ జగన్ రెడ్డి ఇప్పుడు ఏమీ ఎరగనట్టు నా హయాంలో ఎక్కడైనా ఇలాంటి ఘటన ఒక్కటైనా జరిగిందా అంటూ శ్రీరంగనీతులు చెప్పడం కన్నా ప్రజాద్రోహం ఇంకేముంటుంది? వెయ్యి గొడ్లను తిన్న రాబందు ప్రవచనాలు ప్రవచించినట్లు, కరుడు గట్టిన ఫ్యాక్షనిస్టు, ఫాసిస్టు నీతి మాలిన రాజకీయాలు చేస్తూ జగన్ సూక్తిముక్తావళులు వల్లిస్తున్నారు. దేశంలో నీఅంత నీచమైన, సిగ్గు మాలిన పరిపాలన చేశారా జగన్ రెడ్డి? ఇంకా ఏ మొహం పెట్టుకుని రెండేళ్ల తర్వాత నేనే అధికారంలోకి వస్తానని కలలు కంటున్నావు. ప్రజలకు నరకం చూపించి, ప్రతిపక్ష నాయకులను వేధించి, రావణ పాలన చేసి తన పాపాలకు పశ్చాత్తాపం పడకుండా మళ్లీ తనదే అధికారమంటూ జగన్ అతిగా ఊహించుకుంటూ పగటి కలలు కంటున్నాడు. అధికారం అంటే అహంకారం కాదని, బాధ్యతతో కూడిన సేవ అని, నీ కుట్ర రాజకీయాలు చెల్లవని జనం కర్రుతో కాల్చివాత పెట్టారు.

## వైసీపీ ఒక హింస పార్టీ!

కండకావరంతో కళ్ళు మూసుకుపోయిన భస్మాసురుడు... వరమిచ్చిన పరమశివుడి తలపైనే చెయ్యి పెట్టబోయాడు. ఆ రాక్షసుడు చివరికి ఏమయ్యాడు? తన నెత్తిన తానే చెయ్యి పెట్టుకొని కాలి బూడిదయ్యాడు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వానికి తావు లేదని గుర్తించి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించి ఉంటే ఇంత ఘోర పరాభవం ఉండేది కాదు. చేయాల్సిన వినాశనం చేసి తాను ప్రశాంతంగా పాలించానని నక్క వినయాలతో మళ్ళీ మభ్యపెట్టాలని చూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ, నియంతృత్వ పాలన భావి ప్రయోజనాలకు ఎంత ప్రమాదకరమైనదో గుర్తించి ఇటువంటి పాలన అవసరం లేదని, రాష్ట్రానికి పట్టిన పీడ వదిలించుకుని ప్రజలు సంబరాలు చేసుకొన్నారు. మరోసారి జగన్‌ని భరించడానికి ప్రజలు సిద్ధంగా లేరు. గతంలో నీలో వున్న అసలైన అంతర్ముఖుడిని గుర్తించ కుండా గంపలకొద్దీ ఓట్లు వేసి అధికారంలో కూర్చోబెట్టారు. వేగంగా పురోగమిస్తున్న ఆంధ్రప్రదేశ్‌ని సర్వనాశనం చేశారు. అధికారం ఇస్తే ఆంధ్రప్రదేశ్ అంతా అలికి ముగ్గులు పెడతానన్న నీ విధ్వంస పాలనలో ఆంధ్రప్రదేశ్ అస్తవ్యస్తం అయ్యింది. నిరంకుశ, ఫాసిస్టు పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డి సిగ్గు లేకుండా రెండేళ్ల తర్వాత తానే అధికారంలోకి వస్తానంటూ ఉబలాటపడుతున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది కూటమి నే. ప్రజలు నీ రాక్షస పరిపాలనను మర్చిపోలేదు. వైసీపీని గెలిపించి ప్రజలు మరోసారి అనుభవించడానికి సిద్ధంగా లేరు. నీ పార్టీ ఒక హింస పార్టీ అని అందరూ తెలుసుకున్నారు. ప్రజలు ఒకసారి మోసపోయి ఉండవచ్చు. కానీ అన్నిసార్లూ ప్రజలను మోసం చెయ్యడం సాధ్యం కాదని గుర్తించాలి.

- నీరుకొండ ప్రసాద్

# ఎన్నిక లాంఛనమే భారీ మెజారిటీ కోసమే ప్రయత్నం

**●26 నెలల్లో ఇచ్చిన హామీలను అమలు చేశాం : ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ మేయర్ ముక్కా శ్రావణి ఎన్నిక లాంఛనమేనని, అయిదారు లక్షల భారీ మెజారిటీ కోసమే తమ ప్రయత్నమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. నగరంలో మేయర్‌తో పాటు అన్ని వార్డులను కూటమి కైవసం చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గెలుపుపై వైసీపీ నమ్మకం వదిలేసుకుందని ఎద్దేవా చేశారు. శనివారం వైజాగ్ కన్వెన్షన్లో మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గంటా మాట్లాడారు. భీమిలి అర్బన్ ప్రాంతం టీడీపీకి కంచుకోటని, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఓడిపోయినా జీవీఎంసీ పరిధిలో ఆధిక్యం లభించిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో తనకు వచ్చిన 93 వేల ఓట్ల మెజారిటీలో 65 వేలు జీవీఎంసీ పరిధిలోనే వచ్చాయన్నారు. శ్రావణి తండ్రి ముత్యాలనాయుడు నిఖార్సైన టీడీపీ కార్యకర్త అని అన్నారు. 2021లో వైకాపీ దౌర్జన్యాలను తట్టుకుని ఉత్తరంలోని 17 వార్డుల్లో శ్రావణి మాత్రమే గెలిచిందన్నారు. సమయం తక్కువ ఉండడం వల్ల ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసేలా నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని.. కూటమి విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. విశాఖ అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో అభిమానమని, గూగుల్, అర్సెల్లాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, దిగ్గజ ఐటీ కంపెనీల ఏర్పాటుతో విశాఖ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. మిత్రధర్మాన్ని గౌరవిస్తూ టికెట్ల సర్దుబాటు చేసుకోవడంతో నిరాశ చెందిన ఆశావహులకు భవిష్యత్తో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అన్ని సీట్లు గెలిచి కూటమి ఐక్యత తెలియజెప్పాలని పిలుపునిచ్చారు. మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి మాట్లాడుతూ.. 2000లో తన తండ్రికి.. 2021లో తనకు తెదేపా కార్పొరేటర్ టికెట్లు రావడానికి భీమిలి ఎమ్మెల్యే గంటా కారణమని –తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జనసేన ఇన్ఛార్జి పంచకర్ల సందీప్, బీజేపీ ఇన్‌ఛార్జ్ జీరు కైలాష్ రెడ్డి, టీడీపీ భీమిలి ఇన్ఛార్జి చిక్కాల విజయ్‌బాబు, కార్పొరేటర్ అభ్యర్థులు మన్యాల సురేష్, అర్జాల మహేశ్వరి, పిల్లా రేవతి, నాగోతి రూపా కుమారి, గరే జ్యోతి, శాఖారి శ్రీనివాస్, పీవీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కూటమి అభ్యర్థుల విజయం ఖాయం : ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం (చైతన్యరథం): నగరంలోని 27వ వార్డు టీడీపీ అభ్యర్థి బొట్టా నరసాయమ్మ (నీలిమ) ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. జీవీఎంసీ ఎన్నికలు – 2026లో భాగంగా 27వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి బొట్టా నరసాయమ్మ (నీలిమ) ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం శివాజీపాలెం, మంగపురం కాలనీ, తారా మసీద్, బలరాంనగర్ మరియు రాజీవ్ నగర్‌లో జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డులోని ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి, విశాఖ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. మహిళలు బ్రహ్మరథం పట్టడంతో 27వ వార్డులో టీడీపీ విజయం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్యే అతిది గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించి అభివృద్ధికి చేయూతనివ్వాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రజలను కోరారు. శనివారం విజయనగరం నగరపాలక సంస్థ 52, 53, 54 డివిజన్ల గణేష్ కోవెల జంక్షన్లో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. మేయర్గా అవనాపు భార్గవి, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు గెలిపించాలని ఆమె విన్నవించుకున్నారు. ప్రజలందరూ కూటమి పార్టీలకు మద్దతు ఇవ్వాలని, అభివృద్ధి, శాంతియుత పాలన అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. భార్గవి మాట్లాడుతూ ఎమ్మెల్యే అదితి రెండున్నరేళ్ల కాలంలో విజయనగరం నియోజకవర్గంలో సుమారు రూ.570 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆమె బాటలోనే సేవ చేస్తానని ప్రకటించారు. అదితి, భార్గవి ప్రజలతో మాట్లాడి ఓట్లు వేయాలని కోరారు. కార్పొరేటర్ అభ్యర్థులు అనిత, సువ్వారి అనురాధ (బేగం), మైలపిల్లి పైడిరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్లు.. అభివృద్ధికి రూ.1.34 లక్షల కోట్లు

**●26 నెలల్లో ఇచ్చిన హామీలను అమలు చేశాం : ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ 26 నెలల కాలంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.34 లక్షల కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.40 వేల కోట్లను చెల్లించామన్నారు. శనివారం ఆయన 'చెప్పాం.. చేస్తున్నాం' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా ఏటా 67.47 లక్షల మంది విద్యార్థులకు రూ.20,210 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఈ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఇప్పటివరకు 100 కోట్ల ప్రయాణాలు పూర్తయినట్లు యార్లగడ్డ వివరించారు. దీపం పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రెండు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, ఇప్పటివరకు 4.61 కోట్ల సిలిండర్లను మహిళలకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. పెట్టుబడి ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న రైతులకు ఊరట కల్పించేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.12,110 కోట్లు ఇచ్చామన్నారు. రూ.73,507 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేసినట్లు యార్లగడ్డ పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపు ఏకపక్షమే కావాలి

**●పార్టీ శ్రేణులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం!**

**●నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి**



కోటబొమ్మాళి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఏకపక్షంగా ఉండేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. నందిగాం, టెక్కలి మండలాలకు చెందిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి, కూటమి పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలపై మంత్రి అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టి బాధ్యతతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను ప్రజలకు వివరిస్తూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. నాయకులు పినకాన అజయ్ కుమార్, పి. చంద్రశేఖర్, సుబ్రమ్మ, పద్మావతి, లాడి శ్రీను తదితరులు ఉన్నారు.

# 50వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో పట్టాభిరామ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన జనసేన మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ, పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ ఆషాల తరఫున స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కరపత్రాలు పంచారు. మేయర్ అభ్యర్థి రాధాకృష్ణకు గ్లాసు గుర్తుపైన, కార్పోరేటర్ అభ్యర్థి షేక్ ఆషాకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టాభిరామ్ కోరారు.

# విశాఖ తూర్పులో జోరుగా ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం (చైతన్యరథం): 19వ వార్డు టీడీపీ అభ్యర్థి గుడ్ల విజయసాయి ఎన్నికల ప్రచారంలో తూర్పు నియోజకవర్గం టీడీపీ యువనాయకుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొన్నారు. జీవీఎంసీ ఎన్నికలు – 2026లో భాగంగా 19వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గుడ్ల విజయసాయి ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ యువనాయకులు వెలగపూడి ప్రతాప్ రుద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డులోని ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి, విశాఖ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.

# ఎన్నికల ప్రచారంలో జబర్దస్త్ కమెడియన్ల ప్రచారం



అనకాపల్లి (చైతన్యరథం): జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ జబర్దస్త్ కమెడియన్లు రాజు, అప్పారావు ఇంటింటి ప్రచారం చేపట్టారు. 112 వార్డులో జనసేన అభ్యర్థిని ఆళ్ల వైష్ణవి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వ హయాంలో అనకాపల్లిలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. జీవీఎంసీ మేయర్ కూటమి అభ్యర్థిని ముక్కా శ్రావణితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## వచ్చే నెలలోనే చింతలపూడి పనులు మొదలు

**●ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్**



ఏలూరు (చైతన్యరథం): చింతలపూడి ఎత్తిపోతల పథకానికి అడ్డంకులు తొలగిపోయాయని, ప్రాజెక్టు పనులు వచ్చే నెలలోనే మొదలవుతాయనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం మీడియోకు ఎంపీ ప్రకటన విడుదల చేశారు. సగం పైగా పూర్తయ్యి, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని అడ్డంకులను తొలగించుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఇటీవలే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. త్వరగా పనులు మొదలు పెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని, వచ్చే నెలలోనే (నవంబర్) పనులలు మొదలు పెడతామని చెప్పిన ఎంపీ, చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే, ఏలూరు జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలకు కాలువల ద్వారా సాగునీరు అందుతుందని చెప్పారు. చింతలపూడి, నూజివీడు నియోజకవర్గంలోని మెట్ట ప్రాంత రైతుల భూములకు సమృద్ధిగా నీరు అందుతుందని, కాలువలు చెరువులు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయనీ, తాగునీటి సమస్యలు కూడా తీరుతాయని ఎంపీ వివరించారు.

## ద్వారంపూడి రక్తంలోనే మోసం : టీడీపీ నేత మల్లిపూడి

**●కాకినాడ మాఫియా డాన్ ద్వారంపూడి ఆటలు సాగనివ్వం : తుమ్మల**



కాకినాడ (చైతన్యరథం): ద్వారంపూడి రక్తంలో అణువణువునా మోసం ఉందని, తన అక్రమ సంపాదన కోసం తన రాజకీయ ఎదుగుదల కోసం ఎంతటి మోసానికైనా వెనకాడుడని, అక్రమాలు, దందాలు, డ్రగ్స్ మాఫియాతో కాకినాడ నగర ప్రతిష్టను ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి దిగజార్చాడని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు శనివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు మాట్లాడుతూ... వైసీపీ మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్య కేరళ ఎయిర్ పోర్టులో 3 కేజీల డ్రగ్స్‌తో పట్టుబడిన వ్యవహారంపై కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రెస్ మీట్ పెట్టి చంద్రశేఖర్ రెడ్డి డ్రగ్స్ మాఫియాపై నిలదీస్తే, వాటిపై సమాధానం చెప్పకుండా మా నాయకుడు కొండబాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, కేరళ ఎయిర్‌పోర్టులో 3 కిలోల మాదక ద్రవ్యాలతో పట్టుబడిన అంతర్జాతీయ స్మగ్లర్ రోకళ్ల సత్య వ్యవహారానికి అసలు కింగ్‌పిన్ ద్వారంపూడేనని, సత్య అరెస్ట్‌తో తన బండారం బయటపడుతుందనే భయంతోనే అతడిని వెనకేసుకొస్తున్నారని విమర్శించారు.

**నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ మాట్లాడుతూ...** గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దొరికిన వేల కోట్ల హెరాయిన్ దందా, విజయవాడ కేంద్రంగా నడిచిన 'ఆశీ ట్రేడింగ్ కంపెనీ' అక్రమ వ్యవహారాలతోనూ ద్వారంపూడికి సంబంధాలున్నాయని, కాకినాడను గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా ద్వారంపూడి మార్చారని మండిపడ్డారు. బీసీల ఎదుగుదలను జీర్ణించుకోలేక ద్వారంపూడి తరచూ బీసీలపై పెత్తందారీ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని, ఇకపై బీసీలను కించపరిస్తే ద్వారంపూడిని కాకినాడ గడ్డపై తిరగనిచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## కులం, మతం కాకుండా అభివృద్ధిని చూసి ఓటేయండి

**● స్థానిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచన**



కంకిపాడు (చైతన్యరథం): కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఉయ్యూరు పట్టణాన్ని పునర్నిర్మిస్తున్నామని బోడె ప్రసాద్ తెలిపారు. పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జనవరిలో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లను ఎందుకు నిర్లక్ష్యం చేశారో ఆ పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రూ.100 కోట్లతో కృష్ణా జలాలను ఉయ్యూరుకు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలన్నారు.

## కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజల నుంచి విశేష స్పందన

**●అమలాపురంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు**



అమలాపురం (చైతన్యరథం): కోనసీమ జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా అమలాపురం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్, 20వ వార్డు అభ్యర్థి అప్పారి సాయి చంద్రప్రవీణ్ తరఫున విస్తృతంగా డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (AMUDA) చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లం రాజు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్‌తో పాటు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్‌తో పాటు వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## రెండేళ్లలో నగరంలో రూ.604 కోట్లతో అభివృద్ధి పనులు

**●రాజమహేంద్రవరం 2వ డివిజన్‌లో రూ.16 కోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర అభివృద్దే లక్ష్యంగా గత రెండేళ్లలో రూ.604 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన 2వ డివిజన్‌లోని గోపాల్ నగర్ పుంత రోడ్డులో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా 2వ డివిజన్ పరిధిలో సుమారు రూ.16 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. డివిజన్‌లో చేపట్టిన పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకున్న చర్యలను వివరించారు. స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... నగరవ్యాప్తంగా గత రెండేళ్లలో రూ.604 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా స్థానికులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## అభివృద్ధికి అండగా నిలవండి.. కూటమి అభ్యర్థిని గెలిపించండి : మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): ఏడెనిమిదేళ్లుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న లంకలకోడేరు గ్రామంలోని చిన్నపేట రాజీవ్ కాలనీ వాసులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. రూ.55 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణంతోపాటు మంచినీటి సరఫరా పైపులైన్లను విస్తరించడంతో స్థానికులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులతోనూ, లంకలకోడేరు ఎంపీటీసీ కూటమి అభ్యర్థి మైల బత్తుల మిస్సమ్మతో కలిసి మంత్రి రాజీవ్ కాలనీలో పర్యటించారు. స్థానిక మహిళలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2024 ఎన్నికల ప్రచార సమయంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు మహిళలు తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తుచేశారు. చిన్నపేట రాజీవ్ కాలనీతోపాటు పెదమామిడిపల్లిలో రూ.55 లక్షలు, దిగమర్రులో రూ.1.03 కోట్లు, కొత్తపేటలో రూ.48 లక్షలు, సగంచెరువులో రూ.55 లక్షలు, ఆగరులో రూ.69 లక్షలు, చింతపర్రులో రూ.1.23 కోట్లతో తాగునీటి సమస్యల పరిష్కారానికి పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు.

## అధినాయకుడి మెప్పు కోసమే వైసీపీ నేతల రాజకీయ డ్రామాలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**●తమ పబ్లిసిటీ స్టంట్‌లు జగన్ హర్షిస్తాడుగానీ, ప్రజలు కాదనే నిజాన్ని వైసీపీ నేతలు గ్రహించాలి**




చిలకలూరిపేట (చైతన్యరథం): "బట్టకాల్చి మీదేస్తాం.. బురద జల్లి పారిపోతాం.. ఆరోపణలు చేసి ముఖం చాటేస్తాం.. ప్రజల్ని తప్పుదారి పట్టించి పబ్బం గడుపుకుంటామన్నట్టుగా వైసీపీ అధినేత జగన్. ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి తమ పార్టీ నుంచి ఎవరూ ముందుకు రాక. ప్రజలకు ముఖం చూపించలేక, ప్రజా క్షేత్రంలో ధైర్యంగా పోరాడలేకే ఆ పార్టీ నాయకులు, వ్యవస్థలు, అధికారులపై వీరంగం వేస్తూ, కూటమి ప్రభుత్వాన్ని దోషిని చేయాలని చూస్తున్నారు. వైసీపీనేతల ఆలోచనలు, చర్యలు.. దూకుడు విధానాలు చూస్తుంటే వారు ఉగ్రవాదుల కంటే దారుణంగా తయారయ్యారనిపిస్తోంది. రాష్ట్రపతనమే లక్ష్యంగా వారు సాగిస్తున్న వికృత రాజకీయ క్రీడ చివరకు వారినే బలితీసుకుంటుంది.

**హింసాత్మక, ప్రతీకార రాజకీయాల్ని వైసీపీ బాగా వంటపట్టించుకుంది**

నామినేషన్లు అడ్డుకుంటే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో వైసీపీ తరుపున వేల నామపత్రాలు ఎలా దాఖలయ్యాయి? పోలీసులు, అధికారులు సహకరించకుంటే వారు స్వేచ్ఛగా, ప్రచారం ఎలా చేసుకుంటున్నారు? నిర్భయంగా ప్రజల్లో ఎలా తిరుగుతున్నారు? అభివృద్ధి, సంక్షేమంతో కూడిన ప్రజాహిత రాజకీయాలకు కూటమిప్రభుత్వం కట్టుబడితే, హింసాత్మక, ప్రతీకార రాజకీయాల్ని వైసీపీ వంట పట్టించుకుంది. తాము చేయాలనుకున్నది.. చేయబోయేది.. చేశాక ఎదురయ్యే పరిణామాల్ని ముందే ఊహించి, వాటికి అనుగుణంగా తమ కార్యక్రమాల్ని ప్లాన్ చేసుకోవడం.. అంతా అయ్యాక ఆ ఘటనల్ని కూటమి పార్టీలకు ఆపాదించి దుష్ప్రచారం చేసి, లబ్ధి పొందడం జగన్ ముఠాకు బాగా అలవాటైంది.

**ఉనికికోసం, అధినేత మెప్పు కోసమే వైసీపీ నేతలు వీరంగం వేస్తున్నారు**

కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా ఉన్న పల్నాటి సీమలో రాజకీయ చిచ్చురేపి, ఆ మంటల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షల్ని, పాలకుల అభివృద్ధి సంక్షేమాన్ని దహించి వేయాలన్నదే వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో నిత్యం రాజకీయ మంటల్లో కాలిపోయిన పల్నాడు గడ్డ... కూటమి పాలనలో ప్రజాసంక్షేమం.. అభివృద్ధికి చిరునామాగా మారింది అనేది కాదనలేని వాస్తవం. జిల్లాలో ఎన్నికల సందర్భంగా చిలకలూరిపేట సహా, పలుచోట్ల వైసీపీనేతలు కావాలనే కూటమి శ్రేణులపై కవ్వింపు చర్యలు, కుట్రపూరిత దాడులకు పాల్పడుతున్నారు." అని ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట) చైతన్యరథం

# గుంటూరు మేయర్ పీఠంపై కూటమి జెండా ఎగరాలి

●కోవెలమూడి లక్ష్మీ అపర్ణను అఖండ మెజారిటీతో గెలిపించాలి

●పార్టీ నిర్ణయమే శిరోధార్యం.. కూటమి అభ్యర్థి గెలుపే నా లక్ష్యం: దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగర మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణను అఖండ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలని కూటమి నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరులోని మౌర్య కన్వెన్షన్‌లో ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు మద్దతుగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, బోనబోయిన శ్రీనివాస్, చందు సాంబశివరావు, నేరెళ్ల సురేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, తదితర కూటమి నాయకులు హాజరయ్యారు.

**కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యం: ఎమ్మెల్యేలు**

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ, కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకత్వం తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ, మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు పూర్తి మద్దతు అందించాలని కోరారు.

**దేగల ప్రభాకర్ రాజకీయ పరిణతి అభినందనీయం**

మేయర్ అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ కూడా ముందువరుసలో ఉన్నప్పటికీ, పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం మేరకు ఆయనకు అవకాశం లభించలేదని సమావేశంలో పలువురు నాయకులు పేర్కొన్నారు. అయినప్పటికీ పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ, కూటమి అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ విజయానికి మద్దతుగా ఆత్మీయ సమావేశం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

**పార్టీ నిర్ణయమే శిరోధార్యం: దేగల ప్రభాకర్**

ఈ సందర్భంగా ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. "మేయర్ అభ్యర్థి ఎంపికలో నేను కూడా ముందువరుసలో ఉన్నప్పటికీ, పార్టీ సమీకరణాల నేపథ్యంలో అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం మేరకు నాకు అవకాశం లభించలేదు. అయినప్పటికీ పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం. పార్టీ నాయకత్వం తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించడం ప్రతి కార్యకర్త, నాయకుడి బాధ్యతగా భావిస్తున్నాను. పార్టీ నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కూటమి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.

# రూ.240 కోట్లతో నిరంతర తాగునీరందించడమే లక్ష్యం

● అభివృద్ధి చూసి ఓర్వలేకే వైసీపీ తప్పుడు ప్రచారం

● మున్సిపల్ ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని చీఫ్ విప్ జీవీ పిలుపు



వినుకొండ (చైతన్యరథం): పట్టణంలో ప్రతి రోజూ తాగునీరు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, అందుకోసం రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 16,17 వార్డులలో పర్యటించి కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. జీవీ మాట్లాడుతూ... ఏ ప్రభుత్వ హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూదందాలు, అక్రమాల వల్లే ప్రజలు వారిని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి ఇంటికి పంపారని విమర్శించారు.వినుకొండలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బొల్లా తప్పుడు ప్రచారాలకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో 16, 17 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను, అలాగే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షమీం ఖాన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జీవీ ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ, ఎంపిటిసిల స్క్రూటినీలో పాల్గొన్న రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని



ఏలూరు (చైతన్యరథం): జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన జెడ్పీటీసీ నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ పరిశీలకురాలు అంకెం ఇందిరా ప్రియదర్శిని దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు, అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగిన ఎంపిటిసి నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో కుడా పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి కూటమి ఐకత్య సమన్వయమే కూటమికి బలం : ఎమ్మెల్యే భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): బెల్లంకొండ మండలం గంగిరెడ్డిపాలెం ఎంపీటీసీ వివాదం అంశంపై టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు శనివారం ప్రత్యేకంగా చర్చించారు. కార్యకర్తల మధ్య నెలకొన్న చిన్నపాటి మనస్పర్థలను సమన్వయంతో పరిష్కరించుకుని, కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ సమిష్టిగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. పైస్థాయి నాయకులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లుగానే క్షేత్రస్థాయిలోని నాయకులు, కార్యకర్తలు కూడా కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత అభిప్రాయ భేదాలకు తావివ్వకుండా పార్టీ ప్రయోజనాలు, కూటమి లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కూటమి ఐక్యతను చాటుతూ, ప్రజల మద్దతుతో ప్రతి గ్రామంలో విజయమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత, సమన్వయమే కూటమికి అసలైన బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

# బందరు కార్పొరేషన్ కూటమిదే : మంత్రి కొల్లు రవీంద్ర

●మచిలీపట్నంలో కూటమి నాయకుల ప్రచార జోరు



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరేయడం తథ్యమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం నగరంలోని 58, 60వ డివిజన్ల అభ్యర్థులు వడ్డీ చిరంజీవి, వల్లే సీతామహా లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబిదాతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హామీలను, చేసిన అభివృద్ధిని వివరించారు. పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు ప్రజల నుంచి చాలా మంచి స్పందన లభిస్తోందని, కూటమి అభ్యర్థులను అమూల్యమైన ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఘనమైన చరిత్ర కలిగిన మచిలీపట్నంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తరకటూరులో 200 ఎకరాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేశాం. వాటర్ ఫిల్ట్రేషన్ కోసం రూ.16కోట్లు వెచ్చించి ప్రతిరోజూ మంచినీరు అందించేలా చర్యలు చేపట్టాం. భవిష్యత్తులో కృష్ణా నీటిని నేరుగా పంపింగ్ చేసి మచిలీపట్నానికి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. గతంలో నిలిచిపోయిన డ్రైనేజీ పనులను మళ్లీ గాడినపెట్టి, సుమారు రూ.65 కోట్ల వ్యయంతో నూతన పనులు చేపట్టబోతున్నట్లు ప్రకటించారు.

# బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట! : బీసీ నేత వేములకొండ శ్రీనివాస్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు కార్పొరేషన్ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించారు. బీసీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేసే నాయకత్వానికి అండగా నిలవాలని, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి బీసీ సమాజమంతా ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

**బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం: వేములకొండ శ్రీనివాస్**

గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ, కార్పొరేషన్ ఎన్నికల్లో వారికి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. "బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడమే కాదు, వారు ప్రజాప్రతినిధులుగా ఎదిగి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేలా ప్రోత్సహించాలి. బీసీల ఆత్మగౌరవం, అభ్యున్నతి, రాజకీయ భాగస్వామ్యానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వ సంక్షేమానికి జై కొట్టిన వైసీపీ శ్రేణులు

బాపట్ల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బాపట్ల నియోజకవర్గం, కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలకి చెందిన పలువురు ప్రముఖులు తెలుగుదేశం పార్టీ లోకి భారీగా చేరారు. కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు స్వయంగా వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఈ స్ఫూర్తితోనే ప్రజలు మరియు నాయకులు స్వచ్ఛందంగా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మీ ఓటు అభివృద్ధికి బలమైన పునాది కావాలి : మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బి రాజేంద్రప్రసాద్ పిలుపు



ఉయ్యూరు (చైతన్యరథం) : పెనమలూరులోని 16వ వార్డులో టీడీపీ చైర్మన్ అభ్యర్థి చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్, 16వ వార్డ జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇస్లావత్ చింతయ్య విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మన వార్డు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అభ్యర్థులను గెలిపించాలి. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు మేము అందుబాటులో ఉంటాం. ప్రతి ఒక్కరూ టీడీపీ, జనసేన పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలి. మీ ఓటు అభివృద్ధికి బలమైన పునాది కావాలి. టీడీపీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఉయ్యూరు అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలి" అని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

## మంత్రి డాక్టర్ నారాయణ పిలుపు, అజీజ్ ఆధ్వర్యంలో భారీగా మైనారిటీల చేరిక



నెల్లూరు (చైతన్యరథం): స్థానిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు నగర రాజకీయాల్లో సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. 63వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకుడు మొహమ్మద్ జుబేరుద్దీన్ తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో కలిసి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నెల్లూరులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టీడీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నారాయణ సూచించారు. పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేస్తూ ప్రజలతో మమేకం కావాలని, డివిజన్‌లో పార్టీని బలోపేతం చేసి స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించే దిశగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులకు తగిన ప్రాధాన్యం ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు.



# సంక్షేమాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు

మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస రెడ్డి, మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఎన్డీఏ కూటమి చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా 9,10,11,12 వార్డ్ లలో ఉధృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రెండే వాగ్దానాలు ఇచ్చామని, రెండు సంవత్సరాల నాలుగు నెలల లోపే మార్కాపురం జిల్లాను సాధించామని, వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేశామని కానీ చెప్పని వాగ్దానాలు, ఈ ప్రాంతానికి హార్టీకల్చర్ హబ్ తీసుకువచ్చి ఈ ప్రాంతంలో రైతులకు వ్యాపారులకు ఎంతో మేలు చేకూరడానికి కృషి చేశామన్నారు. మార్కాపురం పట్టణంలో 35 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశామని త్వరలోనే వాటిని పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. హడ్కో నిధులతో 30 కోట్ల రూపాయలతో మార్కాపురం పట్టణంలో డ్రైనేజీలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. శివారు ప్రాంతాలైన ఇందిరమ్మ కాలనీ, చెనరాయుడు పల్లి తదితర ప్రాంతాలకు మార్కాపురం పట్టణంలో త్రాగునీరు అందించడానికి 70 కోట్ల రూపాయలతో ఇంటింటికి పైపులైను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వైసీపీకి ఓటు వేస్తే అది మురిగిపోతుందని ఏ పని చేయాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారావు, కూటమి చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున, ఆ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, తెలుగుదేశం జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి

నెల్లూరు (చైతన్యరథం): నగర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. రాబోయే ఎన్నికల్లో నెల్లూరు నగర మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌ని, అలాగే 25వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి గారిని అత్యధిక ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. 25వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



# మడకశిరలో మాయమైపోతున్న వైసీపీ

## ఛత్రం పంచాయతీలో 20 కుటుంబాలు టీడీపీలో చేరిక



మడకశిర (చైతన్యరథం): మడకశిర మండలం ఛత్రం పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ మాజీ సర్పంచ్ భీరప్పతో పాటు వీ. క్రిష్టప్ప, అశ్వత్థనారాయణ, ఎల్. దొడ్డయ్య, చన్నగిరియప్ప, బద్ద నాగరాజు, తిప్పేస్వామి, గంగాధర, అనిల్ కుమార్, గోపాల్, హనుమంతే గౌడ, నంజుండ తదితరులు మొత్తం 20 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ లిగుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని గుండుమల తిప్పేస్వామి ఆహ్వానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమం ఛత్రం పంచాయతీలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండు, నరసేగౌడ, హనుమంతరాయప్ప, నంజుండ, తదితరులు పాల్గొన్నారు.

# గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థిగా సుగవాసి నామినేషన్

మదనపల్లె (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, దివంగత మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు తనయుడు ప్రసాద్ బాబు, గాలివీడు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా మదనపల్లెలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సంబంధిత అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంతో గాలివీడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మరింత పెరిగింది. ప్రజాసేవలో అనుభవం, పార్టీ శ్రేణులతో సమన్వయం, ప్రజలతో సన్నిహిత సంబంధాలు వంటి అంశాలతో సుగవాసి ప్రసాద్ బాబు ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నారు. గాలివీడు మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత లభించాలని, ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని లక్ష్యంగా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో ముందడుగు వేశారు.





# అభివృద్ధి అజెండాతో ఇంటింటికీ ప్రచారం

## కూటమి శ్రేణులతో పాల్గొన్న మంత్రి నారాయణ సతీమణి రమాదేవి

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో కూటమి తన జోరును మరింత పెంచింది. నగరంలోని 67, 68వ డివిజన్లలో మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి నిర్వహించిన రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రచారానికి లభించిన స్పందనతో కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. కార్పొరేటర్ అభ్యర్థులు నిమ్మల ప్రసన్నకుమారి, కట్టుమూరి శైలజతో పాటు మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా టీడీపీ అభిమానులు, కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున కదం తొక్కారు. రోడ్‌షోల వెంట కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా సాగుతుండగా, ఇంటింటి ప్రచారంలో రమాదేవి స్థానికులను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లతో నేరుగా మమేకమయ్యారు. ప్రచారంలో ప్రజలతో సాగించిన సంభాషణలు, స్థానికుల స్పందన కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నాలకు ఊతమిచ్చాయి. డివిజన్లలో ప్రచార సందడి పెరగడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నెల్లూరు నగరాభివృద్ధికి గత రెండున్నరేళ్లలో ప్రభుత్వం రూ.5,748 కోట్లు కేటాయించిందని రమాదేవి వివరించారు. సింహపురిని హరితవనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు వేగవంతమయ్యాయని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నగర సుందరీకరణ, పాఠశాలల అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి అందించాలన్న లక్ష్యం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్కుల ఆధునీకరణతో నగరంలో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతోందని పేర్కొన్నారు. పేదల ఇళ్ల స్థలాల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయని, నగరాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తమకు ప్రధాన బలమని కూటమి నేతలు పేర్కొంటున్నారు. ప్రచారానికి లభిస్తున్న స్పందన నేపథ్యంలో మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్ లక్షకు పైగా మెజారిటీతో విజయం సాధిస్తారని కూటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యర్థులకు డిపాజిట్లు గల్లంతు చేసి నగరంలో తమ ఆధిక్యాన్ని చాటుకుంటామని చెబుతున్నాయి.

# గెలుపే ధ్యేయంగా సమన్వయంతో పనిచేయాలి

## వైసీపీ అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి : మంత్రి సవిత పిలుపు



పెనుకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత సూచించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని బూత్ ఇన్‌చార్జ్‌లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.పార్టీ నాయకులతో కలిసి 'చెప్పాం.. చేస్తున్నాం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చెప్పాం.. చేస్తున్నాం ఇచ్చిన హామీల అమలే మా లక్ష్యం అనే నినాదంతో పార్టీ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని, గత రెండున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలకు వాస్తవాల ఆధారంగా సమాధానం చెప్పాలని, ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి బూత్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసి, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉరవకొండలో ఇద్దరు ఎంపీటీసీలు ఏకగ్రీవం

## విజేతలను అభినందించిన మంత్రి పయ్యావుల

ఉరవకొండ (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగ్రామం పెద్ద కౌకుంట్ల, చిన్న కౌకుంట్ల గ్రామాల్లో ఎంపీటీసీలుగా బరిలోకి దిగిన ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.విజేతలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు ఎంపీటీసీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం తరఫున పోటీ చేసిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభంజనం వీస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసిన అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కదిరిలో జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం

## చైర్మన్ అభ్యర్థి భర్త ఫరూఖ్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



కదిరి (చైతన్యరథం): పట్టణంలోని 13, 14వ వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను భర్త మొగల్ ఫారూఖ్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి చైర్మన్ అభ్యర్థి సోదరి షేక్ అర్షియా భానును, కూటమి తరఫున పోటీ చేస్తున్న 44 మంది కౌన్సిలర్ అభ్యర్థులను తమ అమూల్యమైన ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అరవ గుడిసెల ప్రాంతం వరద ముంపునకు గురై ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సమయంలో వారికి అండగా నిలిచి ఆదుకున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని, స్థానిక ఎమ్మెల్యేగా తాను ప్రజలకు అండగా నిలిచానని కందికుంట వెంకటప్రసాద్ గుర్తుచేశారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, కదిరి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి అభ్యర్థులను గెలిపించి కదిరి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల పక్షాన నిలిచే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

రానున్న నవంబర్ 1వ తేదీ ఎన్నికల్లో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భానుతో పాటు 44 వార్డుల కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి, కదిరి అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలను కోరారు.

# నెల్లూరు అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

## ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): నగర అభివృద్ధిని కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. 57 వ డివిజన్ కూటమి అభ్యర్థి ఖలీల్ షబానా, 72 వ డివిజన్ లో కూటమి అభ్యర్థి సల్మా జహీర్ ల గెలుపు కోసం ఆయన ఇరు డివిజన్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి, పేద పిల్లలకు మెరుగైన విద్య లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో ప్రజలు కార్పొరేటర్లను ఎన్నుకుంటే, ఎన్నికైన కార్పొరేటర్లు మేయర్‌ను ఎన్నుకునేవారని అజీజ్ వివరించారు. ఇప్పుడు మేయర్‌ను కూడా ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానం వచ్చిందని, ఓటర్లు మేయర్‌కు ఒక ఓటు, కార్పొరేటర్‌కు మరో ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మార్పుపై ప్రతి ఓటరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్తుపై అనిశ్చితి సృష్టించి, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని అజీజ్ విమర్శించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. నెల్లూరుకు మంత్రి పొంగూరు నారాయణ ప్రాతినిధ్యం వహించడం నగర ప్రజల అదృష్టమని అజీజ్ అన్నారు. తాను మేయర్‌గా, సల్మా కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో నారాయణ సహకారంతో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పథకాల పనులను ముందుకు తీసుకెళ్లామని గుర్తుచేశారు. అప్పటికే సుమారు 85 శాతం పూర్తయిన పనులను గత ప్రభుత్వం మిగిలిన ఐదేళ్లలో పూర్తి చేయలేదని ఆరోపించారు. గత ప్రభుత్వానికి పేరు వస్తుందనే రాజకీయ ఆలోచనతో ప్రజలకు అవసరమైన పనులను నిలిపివేయడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వ నిధులతోపాటు సొంత నిధులను వెచ్చిస్తూ నగరాభివృద్ధికి మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా పేద పిల్లలు చదివే మున్సిపల్ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. వీఆర్, డీఎస్ఆర్, మూలాపేట, ఆర్ఎస్ఆర్ విద్యాసంస్థల్లో కల్పిస్తున్న సదుపాయాలు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పానికి నిదర్శనమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన సంక్షేమ హామీలను అమలు చేస్తూ, మిగిలిన వాటినీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అజీజ్ తెలిపారు. జనసేన అభ్యర్థి ఆలియాతోపాటు నగరంలోని అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.



# కరవు నేలపై కృష్ణమ్మ పరవళ్ళు

## ఫలించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కృషి



కళ్యాణదుర్గం (చైతన్యరథం): తీవ్ర వర్షాబావ పరిస్థితుల్లో ఉండే ప్రాంతం, ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో మరింత కరువు కొరల్లోకి వెళ్లే పరిస్థితిలో కాలువకు భూములు ఇచ్చిన రైతులను ఒప్పించి 8 రోజుల్లోనే కాలువ పనులు పూర్తి చేసి కరువు నేలలో అది కళ్యాణదుర్గం ప్రాంతంలోని మొదటి చెరువుకు కృష్ణా జలాలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలం చాపిరి చెరువుకు కృష్ణా జలాలకు వేలమంది రైతులతో కలసి శనివారం ప్రత్యేక పూజలు చేసి గంగమ్మకు జల హారతి ఇచ్చి లాంచనంగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న కృష్ణా జలాలు రావడానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో కాలువ పనులు పూర్తి చేయగలిగామని, అంతే కాకుండా మొట్ట మొదటి సారి కళ్యాణదుర్గం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకు వచ్చామని చెప్పారు. గతంలో ఎంతో మంది పాలకులు వచ్చినప్పటికీ ఏనాడూ ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని ఆలోచించలేదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సాగు నీళ్లు ఇవ్వగలిగితేనే అది సాధ్యమవుతుందని అన్నారు. 2018లో బీటీపీకి నీళ్లు ఇచ్చేందుకు కాలువ పనుల కోసం 951 కోట్లతో పనులు మొదలు పెడితే వైసీపీ ప్రభుత్వం ఆపేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ 2028 మార్చి నాటికి పూర్తి చేసి కృష్ణా జలాలతో చెరువులకు నీళ్లు ఇచ్చి సస్యాశ్యామలం చేస్తామని తెలిపారు. అనంతరం కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.



# వైభవంగా బతుకమ్మ సంబరాలు

**'టాగ్స్' అధ్యక్షుడు శరత్‌రావు నాయకత్వంలో సెయింట్ లూయిస్‌లో వేడుకలు... సందడి చేసిన తెలుగు ఆడపడుచులు**

**సెయింట్ లూయిస్ (అమెరికా):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అమెరికాలోని సెయింట్ లూయిస్ ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ సెయింట్ లూయిస్ (TAGS) ఆధ్వర్యంలో చార్లెస్ కౌంటీలోని బ్రోమ్మెల్సియెక్ పార్కులో జరిగిన వేడుకలకు 1,100 మందికి పైగా తెలుగు ప్రజలు, మహిళలు, చిన్నారులు, కుటుంబ సభ్యులు హాజరై ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలుగు ఆడపడుచులు సంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొచ్చి పండుగకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. వారంతా బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ సందడి చేశారు.

ఈ సందర్భంగా టాగ్స్ అధ్యక్షుడు శరత్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అమెరికాలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమెరికాలో పెరుగుతున్న తెలుగు చిన్నారులకు తెలంగాణ పండుగల విశిష్టతను తెలియజేయడం, మన భాష, సంస్కృతిని అందించడం టాగ్స్ నిరంతర కృషిలో భాగమని తెలిపారు. ఈ మహోత్సవానికి కాటెల్‌విల్లే మేయర్ స్టీఫెన్ థాంప్సన్, చెస్టర్‌ఫీల్డ్ కౌన్సిల్ సభ్యుడు గ్యారీ బుదూర్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలో పాల్గొనడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

టాగ్స్ అధ్యక్షుడు శరత్‌రావు నాయకత్వంలో ఉపాధ్యక్షుడు రాకేష్ మోర, కార్యదర్శి వినయ్ బేలే, కోశాధికారి వెంకట్ చింతలచెరువు, ప్రజా సంబంధాల కార్యదర్శి శ్రీధర్ నడికుడి, సాంస్కృతిక కార్యదర్శి కవిత పల్లెతో పాటు కార్యవర్గ సభ్యులు, సాంస్కృతిక కమిటీ సభ్యులు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. టాగ్స్ బోర్డు సభ్యులు ప్రవీణ్ చింత, నవీన్ చేపూరి, శ్రీనివాస్ సాదే తమ వంతు సహకారం అందించారు. వెంకట్ బండి, రామ్ గుడి, వేణు చిల్లల, హేమంత్ కుమార్, సందీప్ తొండల, ఎల్ఎన్ రావు, రవి జులకంటి, మల్లికార్జున్, సాయి, సందీప్, సచిన్ ముద్రసాని తదితర వాలంటీర్లు కార్యక్రమం విజయవంతం కావడానికి విశేష సహకారం అందించారని నిర్వాహకులు చెప్పారు.

## ఆస్టిన్‌లో 'రాంలీల' రంగస్థల ప్రదర్శన




**ఆస్టిన్ (అమెరికా):** ఆస్టిన్ హిందూ టెంపుల్, కమ్యూనిటీ సెంటర్ ఆధ్వర్యంలో దసరా, దీపావళి-2026 మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రేక్షకుల కోరిక మేరకు 'రాంలీల' అన్న దానిని రంగస్థల ప్రదర్శనగా ఇవ్వనున్నారు. ఇవి కేవలం రెండు ప్రదర్శనలు మాత్రమే వుంటాయని ట్రస్ట్ ప్రకటించింది. మొదటి ప్రదర్శన ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5.55కి, రెండో ప్రదర్శన రాత్రి 7.10 గంటలకు ప్రారంభం అవుతాయి. షో జరుగుతున్నంత సేపూ ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని నిర్వాహకులు చెప్పారు.

## అల్బనీలో తెలుగు మహిళ మృతి



**న్యూయార్క్:** అమెరికాలోని తెలుగు కమ్యూనిటీలో మరో విషాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన శ్రీజ పుప్పాల (33) అనారోగ్యంతో కన్నుమూసింది. భర్త, రెండేళ్ల చిన్నారితో కలిసి న్యూయార్క్‌లోని అల్బనీలో ఉంటున్న ఆమె కొన్ని రోజుల క్రితం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైంది. మెదడులో రక్తస్రావం అయినట్టు గుర్తించిన వైద్యులు చికిత్స కొనసాగించారు. ఈ క్రమంలో ఆరోగ్యం మరింతగా క్షీణించి తుదిశ్వాస విడిచింది. శ్రీజ అంత్యక్రియలను ఆదివారం న్యూయార్క్‌లోనే నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. శ్రీజ స్వస్థలం విజయవాడ కాగా తూర్పు గోదావరి జిల్లా కూర్మాపురానికి చెందిన సతీష్‌తో వివాహం జరగడంతో ఉద్యోగ రీత్యా అమెరికాలో నివాసం ఉంటున్నారు. ఆమె మరణంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అందరితో ఎప్పుడూ సరదాగా ఉంటూ ఎవరికి అవసరమున్నా తన వంతు సాయం చేయడంలో శ్రీజ ముందుండేదని స్నేహితులు, శ్రేయోభిలాషులు గుర్తు చేసుకుంటున్నారు. ఒక మంచి స్నేహితురాలిగానే కాకుండా ప్రేమను పంచే భార్యగా, ఓ మంచి తల్లిగా ఉన్న ఆమె అకాల మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలుగుదేశం ఆస్ట్రేలియా కృషి సఫలం

**విజయవాడలో ఆస్ట్రేలియా ఇమ్మిగ్రేషన్ మెడికల్ సర్వీసెస్**

**మణిపాల్ ఆస్పత్రికి అధికారికంగా గుర్తింపు**

**రేపటి నుంచి అందుబాటులోకి వైద్య సేవలు**

**విజయవాడ (చైతన్యరథం):** ఆస్ట్రేలియా వీసా దరఖాస్తుదారులకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ మెడికల్ ఎగ్జామినేషన్స్ (IMEs) నిర్వహించేందుకు విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రికి అధికారిక గుర్తింపు లభించింది. 'తెలుగుదేశం ఆస్ట్రేలియా' నిరంతర కృషి, పట్టుదలే ఇందుకు కారణమైంది. గడిచిన 11 నెలల వ్యవధిలో నిరంతర శ్రమతో 70 ఈ-మెయిల్స్, సాంకేతిక, క్లినికల్ అంచనాలకు సంబంధించిన 35 కీలక పత్రాలను సమర్పించి ఈ గుర్తింపు దక్కడంలో 'తెలుగుదేశం ఆస్ట్రేలియా' బృందం కీలక పాత్ర పోషించింది. ఆస్ట్రేలియా వీసా వైద్య పరీక్షల సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్‌లో అధికారిక గుర్తింపు పొందిన తొలి ఆస్పత్రిగా విజయవాడ మణిపాల్ ఆస్పత్రి రికార్డు సృష్టించింది.



ఎన్ఆర్ఐ టీడీపీ కార్యదర్శి విజయ్




ఈ కేంద్రంలో సోమవారం నుంచి వైద్య పరీక్షల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు ఈ పరీక్షల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చే తెలుగు ప్రజలకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని ప్రతినిధులు తెలిపారు. ఈ మైలురాయిని సాధించేందుకు విరామం లేకుండా శ్రమించిన డాక్టర్ ఫణీందర్ తాతినేని, విజయ్ చెన్నుపాటి, సతీష్ గద్దే, నెహ్రూ అతోటలకు తెలుగుదేశం ఆస్ట్రేలియా ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఓహియోలో ఇండో-అమెరికన్ ప్రెస్ క్లబ్ 11వ వార్షిక సదస్సు

**హాజరైన పలువురు ప్రముఖులు... ఏఐ సాంకేతికత, జర్నలిజం భవిష్యత్తుపై లోతైన చర్చలు**

**సిన్సినాటి (ఓహియో):** ఇండో-అమెరికన్ ప్రెస్ క్లబ్ (IAPC) 11వ వార్షిక అంతర్జాతీయ మీడియా సదస్సు (IMC 2026) ఓహియోలోని షారన్‌విల్లేలో ఉన్న 'డెల్టా హోటల్స్ బై మారియట్' ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో జర్నలిజం బలోపేతం, పత్రికా స్వేచ్ఛ-సమగ్రత కాపాడటం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీడియా నిపుణుల మధ్య సహకారాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఉత్తర అమెరికా, భారత దేశం, యూరప్, మధ్య ప్రాచ్య దేశాల నుంచి విలేకరులు, ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, రచయితలు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సత్యం, జ్ఞానం, వృత్తిపరమైన శ్రేష్ఠతను పెంపొందించే లక్ష్యంతో ఓహియో అసెంబ్లీ మాజీ సభ్యుడు నీరజ్ అంటాని, ఐఏపీసీ బోర్డు చైర్మన్ డాక్టర్ సతీష్ కథుల, వ్యవస్థాపక చైర్మన్ గిన్సోమ్ జకారియా, వ్యవస్థాపక అధ్యక్షుడు అజయ్ ఘోష్, ఐఏపీసీ నాయకత్వ బృందం సంప్రదాయబద్ధంగా జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.

డాక్టర్ సతీష్ కథుల మాట్లాడుతూ.. "సాంకేతిక పరివర్తన వేగంగా జరుగుతున్న ఈ యుగంలో జర్నలిజంలో అర్థవంతమైన సంభాషణ, వృత్తిపరమైన సహకారం, బాధ్యతాయుతమైన విలేకరితనం అత్యంత అవసరం" అని ఉద్ఘాటించారు. తప్పుడు సమాచారం, రాజకీయ ధ్రువీకరణ వంటి సవాళ్లు పెరిగినప్పటికీ



జర్నలిజం ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభంగా నిలుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. సదస్సులో పలువురు రంగాలకు చెందిన ప్రముఖులు... గ్రెగ్ ల్యాండ్స్‌మన్ (యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు), అఫ్తాబ్ పురేవాల్ (సిన్సినాటి మేయర్), నీరజ్ అంటానీ (ఓహియో అసెంబ్లీ మాజీ సభ్యుడు), మాధ్యూ శామ్యూల్ (అంతర్జాతీయ పరిశోధనాత్మక విలేకరి), మీరా నాయర్ (ప్రముఖ నటి, మీడియా ప్రముఖురాలు), నిహారిక రైజాదా (బాలీవుడ్ నటి) తమ అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు గ్రెగ్ ల్యాండ్స్‌మన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పాలనలో స్వతంత్ర పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సిన్సినాటి మేయర్ అఫ్తాబ్ పురేవాల్ దక్షిణ ఆసియా అమెరికన్ల కృషిని కొనియాడారు.

'కథకులకు సాధికారత, న్యూస్‌రూమ్‌ల పరివర్తన" అనే ప్రత్యేక సెషన్‌ను మీడియా నిపుణురాలు మీరా నాయర్ నిర్వహించారు. వార్తల ఉత్పత్తి, న్యూస్‌రూమ్ ఆటోమేషన్, నైతిక రిపోర్టింగ్ విధానాలపై డాక్టర్ సతీష్ కథుల, రాయ్ ముత్తు ముదలియార్, వినోద్ తారకన్, రాయ్ రత్నవేల్, పర్వీన్ చోప్రా, అజయ్ ఘోష్ తదితరులు ప్యానెలిస్టులుగా పాల్గొని చర్చించారు. ఆటోమేటెడ్ వార్తల యుగంలోనూ మానవీయ కోణాన్ని, విశ్వసనీయతను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని చర్చించారు.

# తమిళనాడులో విమాన ఇంధనంపై భారీగా వ్యాట్ తగ్గింపు

## ఈ నిర్ణయంపై టీవీకే అధినేత సీఎం విజయ్‌కు ధన్యవాదాలు తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



తమిళనాడు రాష్ట్రంలో విమానయాన రంగానికి, ప్రయాణికులకు ఊరటనిస్తూ ముఖ్యమంత్రి విజయ్ నాయకత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా విమాన ఇంధనం (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, ఏటీఎఫ్)పై మూలధన విలువ ఆధారిత పన్నును (వ్యాట్) భారీగా తగ్గిస్తూ తమిళనాడు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చెన్నై విమానాశ్రయంలో ఇంధనంపై వ్యాట్‌ను 29 శాతం నుంచి16 శాతానికి తగ్గించారు. ఇతర విమానాశ్రయాలు: రాష్ట్రంలోని మిగిలిన అన్ని ప్రాంతీయ విమానాశ్రయాలలో ఈ పన్నును ఏకంగా 29 శాతం నుంచి 1 శాతానికి తగ్గించారు. చెన్నై కాకుండా ఇతర ప్రాంతాలలో నడిచే నలభై వేల కిలోల కంటే తక్కువ బరువున్న చిన్న విమానాలపై పన్నును 5 శాతం నుంచి 1 శాతానికి తగ్గించారు. ఈ తగ్గింపులు ఏడాది పాటు (2027 అక్టోబర్ 31 వరకు) అమలులో ఉంటాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి విజయ్‌పై ప్రశంసలు కురిపించారు. 'విమాన ఇంధనంపై వ్యాట్‌ను తగ్గించిన తమిళనాడు ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. విమానయాన రంగానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఈ కీలక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి విజయ్‌కు ధన్యవాదాలు. విమాన ప్రయాణాలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఇటువంటి సహకారం చాలా అవసరం' అని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఈ నిర్ణయం ఎందుకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. విమానయాన సంస్థల మొత్తం వ్యయంలో ఇంధన వాటా సాధారణంగా 30 నుంచి 40 శాతం వరకు ఉంటుంది. కానీ ఇటీవలి కాలంలో అది 55 నుంచి 60 శాతానికి పెరిగింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన అమెరికా ఇరాన్ యుద్ధం కారణంగా ముడిచమురు ధరలు గత పదేళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయి. దానికితోడు రూపాయి విలువ క్షీణించడం, విదేశీ వైమానిక మార్గాలు మూతపడటంతో విమాన సంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పన్నుల తగ్గింపు వల్ల విమాన సంస్థల ఖర్చులు తగ్గి, రాబోయే పండుగల సీజన్‌లో విమాన చార్జీలు తగ్గే అవకాశం ఉంది. తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి విరుదై మగల్ కీర్తన స్పందిస్తూ, ఈ నిర్ణయం వల్ల ప్రాంతీయ విమానాశ్రయాల అనుసంధానం పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా వృద్ధి చెందుతుందని తెలిపారు.



# ఒంటికి నిప్పంటించుకుని విద్యార్థిని ఆత్మహత్య

## ఢిల్లీలోని షాదరా జిల్లా కృష్ణానగర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో దుర్ఘటన

ఢిల్లీలోని షాదరా జిల్లా కృష్ణానగర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పన్నెండో తరగతి చదువుతున్న పదిహేడేళ్ల విద్యార్థిని శనివారం పాఠశాల ఆవరణలోనే ఒంటికి నిప్పు పెట్టుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తీవ్ర దిగ్భ్రాంతికర ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికను తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు పోలీసులు ధ్రువీకరించారు. ఘటనా స్థలంలో లభించిన మూడు పేజీల లేఖ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అంతకుముందు, పాఠశాలలో అగ్నిప్రమాదం జరిగిందంటూ పీసీఆర్ కాల్ రాగానే కృష్ణానగర్ పోలీసు స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. పాఠశాల సెక్యూరిటీ గార్డు గది వెనుక సగం కాలిన స్థితిలో ఉన్న విద్యార్థినిని పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలో పరిశీలించగా విద్యార్థిని రాసిన మూడు పేజీల లేఖ (సూసైడ్ నోట్) పోలీసులకు లభించింది. ప్రాథమిక నివేదికల ప్రకారం సదరు విద్యార్థిని తన పాఠశాల బ్యాగ్‌లో పెట్రోల్ వంటి రసాయన ద్రవంతో కూడిన సీసాని పాఠశాలకు తెచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించేందుకు క్రైమ్ సీన్ టీమ్‌ను రంగంలోకి దించారు. ఫైర్ బ్రిగేడ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు. డీసీపీ వెల్లడించిన వివరాల ప్రకారం, సదరు విద్యార్థిని వయస్సు పదిహేడేళ్లని కుటుంబ సభ్యులు తెలిపారని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి, ఘటనకు గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. లభించిన లేఖలోని విషయాలు, ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని తెలిపారు.

# పీస్ బాండ్‌పై సంతకం చేయను : నేహా బోరా



స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌కు శాంతియుతంగా వ్యవహరిస్తానని హామీ ఇస్తూ సమర్పించాల్సిన పీస్ బాండ్‌పైన తాను సంతకం చేయనని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా తేల్చిచెప్పారు. భారత ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల్లో పాల్గొన్నందుకు నేహా బోరాను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత నేహాను విడుదల చేస్తూ.. శాంతిభద్రతలు కాపాడతాననే పూచీకత్తుతో రూ. 10 వేల వ్యక్తిగత బాండ్‌పై సంతకం చేయాలంటూ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను ఆమె ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే కోర్టు నేహా పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ నేపథ్యంలో తాను పీస్ బాండ్‌పై సంతకం చేయదలచుకోలేదని ఆమె స్పష్టం చేశారు. 'ఎవరి శాంతిని నేను కాపాడాలి?' అంటూ ప్రశ్నించారు. ఓ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన తెలియజేయడం ప్రజాస్వామిక హక్కని చెప్పారు. ప్రశ్నిస్తే చాలు.. శాంతికి భంగం కలిగించినట్లు ప్రభుత్వం భావిస్తోందని విమర్శించారు. కాగా 'సర్' ప్రక్రియపై ఎన్నికల కమిషనర్లే అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ నిర్వహించిన నిరసనల్లో నేహా బోరా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# నోయిడాలో అగ్నిప్రమాదం : ఒకరి మృతి, నాలుగు దుకాణాలు భస్మీపటలం

దేశ రాజధాని ఢిల్లీ సమీపంలోని నోయిడాలో శనివారం అగ్నిప్రమాదం చోటుకుంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నోయిడాలోని రాయ్‌పూర్‌లోని 126వ సెక్టార్ వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాల్లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. కాగా.. ఘటనాస్థలంలో ఓ వ్యక్తి స్పృహ కోల్పోయి కనిపించడంతో.. అగ్నిమాపక సిబ్బంది బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించారు. కాగా.. అప్పటికే బాధితుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా.. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.



# కఠినంగా సింగిల్ యూజ్ వైద్య పరికరాల పునర్వినియోగంపై నిషేధం

## రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

ఒకసారి వాడిపారేసే (సింగిల్ యూజ్) వైద్య పరికరాలు, సర్జికల్ వస్తువుల పునర్వినియోగంపై ఉన్న నిషేధం కఠినంగా అమలు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ వైద్య పరికరాలను మళ్లీ వాడితే ఇన్ఫెక్షన్ల ముప్పు ఉంటుందని పేర్కొంది. అంతేకాకుండా అలాంటి పరికరాలకు రోగుల నుంచి పూర్తి చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సింగిల్ యూజ్ వైద్య పరికరాలను మళ్లీ వాడకుండా కఠినంగా నిషేధం అమలు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్రాలు, యూటీలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్‌ఎస్) ఈనెల 16న లేఖ రాసింది. ఒకసారి వాడిపారేసే మెడికల్ డివైజెస్‌ను కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో స్టెరిలైజ్ చేసి మళ్లీ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా కార్డియోలజీ, నెఫ్రాలజీ, ఆంకాలజీ, వ్యాస్కులర్ సర్జరీ, న్యూరోసర్జరీ వంటి విభాగాల్లో అలాంటి ఐటమ్స్ వాడుతున్నట్లు తెలిసిందని డీజీహెచ్‌ఎస్ వెల్లడించింది. అలాంటి మెడికల్ డివైజెస్‌లో కార్డియాక్ క్యాథటర్స్, గైడ్‌వైర్స్, బెలూన్ అండ్ అబ్లేషన్ క్యాథటర్స్, డయాలసిస్ పరికరాలు, సర్జికల్ స్టేపలర్స్, ల్యాప్రోస్కోపిక్ ట్రాకార్స్, ఆర్థోపెడిక్ డ్రిల్ బిట్లు, సిరంజీలు, సూదులు ఉన్నాయని వివరించింది. అలాంటి పరికరాలను స్టెరిలైజ్ చేసి వాడినా ఇన్ఫెక్షన్ ముప్పు ఉంటుందని, అంతేకాకుండా హెపటైటిస్ బీ, సీతో పాటు హెచ్ఐవీ, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల ముప్పు కూడా ఉండవచ్చని తెలిపింది. ఒకసారి వాడిపారేసే పరికరాలను మళ్లీ వాడడం సేఫ్ కాదని డీజీహెచ్‌ఎస్ పేర్కొంది. ఈ నేపథ్యంలో అలాంటి డివైజెస్ పునర్వినియోగంపై కఠినంగా నిషేధం అమలయ్యేలా చూడాలని రాష్ట్రాలు, యూటీలకు డీజీహెచ్‌ఎస్ స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940, మెడికల్ డివైజెస్ నిబంధనలు 2017, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం అటువంటి పరికరాలను మళ్లీ వాడకూడదని వెల్లడించింది. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు ఆ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించకుండా చూడాలని హెచ్చరించింది.

# భారత్‌తో సంబంధాలు మరింత బలోపేతం

## విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో భేటీలో అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రి జెహూన్ బేరమోవ్ ధీమా




భారతదేశంతో ద్వైపాక్షిక సంబంధాలు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాయని అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రి జెహూన్ బేరమోవ్ ధీమా వ్యక్తం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్. అజర్‌బైజాన్ రాజధాని బాకూ పర్యటన సందర్భంగా ఇరు దేశాల విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన భేటీ ఫలప్రదంగా ముగిసింది.

ఇరు దేశాల మధ్య ఇంధనం, ఔషధ రంగాలు (ఫార్మాస్యూటికల్స్), వ్యవసాయం, రవాణా కారిడార్ల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. రెండు దేశాల మధ్య వార్షిక వాణిజ్యం ప్రస్తుతం అరవై కోట్ల డాలర్లకు చేరిందని, అయితే ఇది ఇరు దేశాల అసలు సామర్థ్యం కంటే తక్కువగా ఉందని, దీనిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అజర్‌బైజాన్‌లోని ప్రధాన చమురు, గ్యాస్ ప్రాజెక్టులలో భారతదేశానికి చెందిన ఓఎన్‌జీసీ తన భాగస్వామ్యాన్ని పెంచుకుందని, అలాగే వెయ్యికి పైగా భారతీయ కంపెనీలు అక్కడ క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. బాకూ, ఢిల్లీ మధ్య రెండు ప్రత్యక్ష విమాన సర్వీసులు నడుస్తున్నాయని, ఈ సంవత్సరం సుమారు ఐదువందల మంది భారతీయ విద్యార్థులు అజర్‌బైజాన్ ఉన్నత విద్యాసంస్థల్లో చేరారని బేరమోవ్ తెలిపారు. ఆర్మేనియా, అజర్‌బైజాన్ శాంతి చర్చలు, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ పరిణామాలపై ఇరు మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

### అజెర్‌బైజాన్ అధ్యక్షుడితో జైశంకర్ భేటీ

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్.. అజెర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలీయెవ్‌తో భేటీ అయ్యారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి అధ్యక్షుడు చూపుతున్న సానుకూల దృక్పథాన్ని జైశంకర్ కొనియాడారు.



# టిబెట్‌లో భారీ భూకంపం

## 16 మంది మృతి, 32 మందికి గాయాలు, 11 మంది పరిస్థితి విషమం

చైనా ఆధీనంలోని టిబెట్ ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.0 తీవ్రతతో వచ్చిన ప్రకంపనలు భారీ ప్రభావాన్ని చూపించాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 32 మంది గాయపడినట్లు చైనా అధికారిక వార్తా సంస్థ జిన్హువా వెల్లడించింది. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. టిబెట్‌లోని ఉత్తర ప్రాంతమైన నాగ్కు నగర పరిధిలో ఈ భూకంపం సంభవించింది. గురువారం రాత్రి స్థానిక కాలమానం ప్రకారం 10.33 గంటల సమయంలో భూమి కంపించింది. భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు చైనా భూకంప పర్యవేక్షణ సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసా నుంచి ఈ ప్రాంతం సుమారు 400 కిలోమీటర్ల దూరంలో ఉంది. భూకంపం కారణంగా నాగ్కు ప్రాంతంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. నాగ్కు ప్రాంతంలో కనీసం 339 ఇళ్లు, 20 పశువుల కొట్టాలు దెబ్బతిన్నాయి. కొన్ని గ్రామాల్లో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప బాధితులను రక్షించేందుకు అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేశారు. స్థానికంగా 1,600 మందికి పైగా సిబ్బందిని సహాయక చర్యల్లో భాగస్వాములను చేశారు. బాధితుల కోసం తాత్కాలిక నివాసాలు, గుడారాలు, పడకలు, చలిని తట్టుకునేందుకు అవసరమైన దుస్తులను అందిస్తున్నారు.

# అనితరసాధ్యం భారత్ సార్వభౌమాధికారం

## సైనిక ఘర్షణపై ప్రచారంలో అమెరికా, పాక్ దొందూ దొందే



భారత్, పాకిస్థాన్ మధ్య 2025లో జరిగిన సైనిక ఘర్షణను తానే ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. ఇరు దేశాలపై 250 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించడంతోనే కాల్పులు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్యం చేసే అవకాశాన్ని కోల్పోతారని ఇరు దేశాల నాయకులను హెచ్చరించినట్లు చెప్పారు. అయితే, భారత్ మాత్రం ఈ ఘర్షణలో మూడో దేశం మధ్యవర్తిత్వం వహించిందన్న వాదనను పదేపదే ఖండిస్తోంది. ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ భారత్, పాకిస్థాన్ ఘర్షణ గురించి మాట్లాడారు. ఇరు దేశాలు అణ్వాయుధాలు కలిగిన దేశాలని, వాటి మధ్య పోరు కొనసాగితే అమెరికాతో వాణిజ్య సంబంధాలను నిలిపివేస్తామని చెప్పినట్లు వివరించారు. 'మీరు పోరాడుతూనే ఉంటే అమెరికాతో వ్యాపారం చేయలేరు. మీపై 250 శాతం భారీ సుంకాలు విధిస్తా. అప్పుడు మీరు ఎలాంటి వ్యాపారమూ చేయలేరు' అని హెచ్చరించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. తన హెచ్చరికలతో ఇరు దేశాల నాయకులు ఆగ్రహానికి గురయ్యారని, చివరకు కాల్పులు ఆపేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ విధంగా పలు యుద్ధాలను ఆపానని మరోసారి తనకు తానే ఘనత ఆపాదించుకున్నారు. భారత్, పాకిస్థాన్ సైనిక ఘర్షణలో 11 విమానాలు కూలిపోయాయని కూడా ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఏ దేశానికి చెందిన విమానాలు ఎన్ని కూలిపోయాయనే వివరాలను ఆయన వెల్లడించలేదు. కాగా, కాల్పుల విరమణలో అమెరికా పాత్రను భారత్ ఇప్పటివరకు నిర్ధారించలేదు. భారత్, పాక్ సైనిక ఘర్షణను నిలిపివేయాలని ఏ ప్రపంచ నాయకుడూ తనను కోరలేదని ప్రధాని మోదీ గతంలో స్పష్టం చేశారు. అయితే పాకిస్థాన్ మాత్రం అమెరికా వల్లే కాల్పుల విరమణ జరిగినట్టు పలు సందర్భాల్లో చెప్పింది.

# టెహ్రాన్‌పై మళ్ళీ కాలుదువ్వుతున్న ట్రంప్

## తీవ్ర పరిణామాలు తప్పవంటున్న ఇరాన్

అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌పై మరో సైనిక చర్య చేపట్టే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా.. అమెరికా, ఇజ్రాయెల్ మళ్లీ దాడులకు దిగితే గల్ఫ్ ప్రాంతంలోని సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుళ్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ఫ్లోరిడాలో జరిగిన ర్యాలీలో ట్రంప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా మరోసారి 'ఎపిక్ ఫ్యూరీ' పేరుతో సైనిక చర్య చేపట్టవచ్చని పేర్కొన్నారు. అయితే, కొత్త దాడులు ఎప్పుడు జరుగుతాయి, వాటి లక్ష్యాలేమిటి అనే విషయాలపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధం దాదాపు ఎనిమిదో నెలలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు యుద్ధాన్ని త్వరగా ముగించే సామర్థ్యం అమెరికాకు ఉందనీ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, వెంటనే ముగించాలా, లేక క్రమంగా తగ్గుముఖం పట్టేలా చూడాలా అన్నది నిర్ణయించాల్సి ఉందని వ్యాఖ్యానించారు.అమెరికా, ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇద్దరు సీనియర్ ఇరాన్ భద్రతా అధికారులు హెచ్చరించారు. అమెరికా దాడికి దిగితే గల్ఫ్‌లోని సముద్రగర్భ సమాచార కేబుళ్లను ధ్వంసం చేసే ప్రణాళికలను ఇరాన్ సిద్ధం చేసిందని వెల్లడించారు. అలాగే, హోర్ముజ్ జలసంధి కింద ఉన్న ఏడు ప్రధాన ఇంటర్నెట్ కేబుళ్లను లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ అధికారి యదొల్లా జవానీ కూడా హెచ్చరించారు. ఈ కేబుళ్లు అంతర్జాతీయ ఇంటర్నెట్ సమాచార రవాణాకు కీలకం. వీటికి నష్టం జరిగితే ఇంటర్నెట్ వేగం తగ్గడం, ఆన్‌లైన్ లావాదేవీలు, ఈ-కామర్స్, క్లౌడ్ సేవలకు అంతరాయం వంటి సమస్యలు తలెత్తవచ్చు.



# జోర్డాన్‌లో చర్చిపై దుండగుల కాల్పులు : ఏడుగురి మృతి

జోర్డాన్‌లోని ఓ చర్చిపై దుండగులు జరిపిన కాల్పులు తీవ్ర కలకలం రేపాయి. అంత్యక్రియల కార్యక్రమం జరుగుతుండగా సాయుధులు దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. జోర్డాన్ రాజధాని అమ్మాన్‌కు సుమారు 180 కి.మీ. దూరంలోని కరాక్ ప్రాంతంలో ఉన్న గ్రీక్ ఆర్థడాక్స్ చర్చిలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. అంత్యక్రియలు ప్రారంభమైన సుమారు 15 నిమిషాల తర్వాత ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో అక్కడున్నవారు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారు. జోర్డాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసిన వీడియోలో ఇద్దరు వ్యక్తులు పిస్టళ్లతో చర్చి వద్దకు వచ్చి కాల్పులు జరపడం కనిపించింది. అనంతరం సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో వచ్చిన మరో వ్యక్తి కూడా కాల్పులకు తెగబడ్డాడు. వీడియోలో ముగ్గురు చర్చి వైపు దూసుకెళ్లిన దృశ్యాలు స్పష్టంగా నమోదయ్యాయి. వారి దాడిలో ఓ వ్యక్తి అక్కడికక్కడే రక్తపు మడుగులో పడి ప్రాణాలు కోల్పోయాడు. పలువురు ప్రాణభయంతో పరుగులు తీశారు. అయితే, దాడిలో పాల్గొన్న వారి కచ్చితమైన సంఖ్యపై అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు. కాగా, కాల్పుల్లో గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రి ఇబ్రహీం అల్-బదూర్ వెల్లడించారు. దాడికి పాల్పడినవారు ఎవరు? వారి వెనుక ఏదైనా ఉగ్రవాద సంస్థ ఉందా? అనే విషయాలు ఇంకా నిర్ధారణ కాలేదు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ దాడిని జోర్డాన్ రాజు అబ్దుల్లా-2 తీవ్రంగా ఖండించారు. బాధ్యులకు కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఈ దాడికి ఉగ్రవాద భావజాలం, మతోన్మాదమే కారణమని ప్రధాని జాఫర్ హసన్ పేర్కొన్నారు. మరోవైపు, ఐక్యరాజ్యసమితి దాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపింది. ఈ ఘటనతో జోర్డాన్ ప్రభుత్వం మూడు రోజుల జాతీయ సంతాప దినాలను ప్రకటించింది. కాగా, దుండగులను గుర్తించి పట్టుకునేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. దాడికి బాధ్యత వహిస్తూ ఇప్పటివరకు ఏ సంస్థా అధికారికంగా ప్రకటన చేయలేదు.

# తెలుగు కుర్రాళ్లు అదుర్స్

## రెండో టీ20లో ఉత్కంఠ పోరులో కివీస్‌పై భారత్ గెలుపు




ఇండియా-న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం జరిగిన రెండో టీ20లో టీమిండియా విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠ సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు అసలైన మజాను అందించింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ అర్ధ సెంచరీతో చెలరేగడంతో టీమిండియాకు విజయం దక్కింది. మొదట టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. అనంతరం 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు త్వరగా వికెట్లు కోల్పోయింది. 4.4 ఓవర్లలో 40 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ సంజూ శాంసన్ 14 పరుగులకు ఔటయ్యాడు. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ 4 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. చాలా రోజుల తర్వాత టీ20లోకి ఎంట్రీ ఇచ్చిన వైభవ్ నిరాశపరిచాడు. ఆ తర్వాత జట్టు 56 పరుగుల వద్ద అభిషేక్ శర్మ (27 పరుగులు) ఔటయ్యాడు. దీంతో టీమిండియా 56 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 7 పరుగులు మాత్రమే చేసి 4వ వికెట్‌కు వెనుదిరిగాడు. అప్పటికే బ్యాటింగ్‌లో ఉన్న అక్షర్ పటేల్ కూడా వెంటనే ఔటయ్యాడు. దీంతో 71 పరుగులకే టీమిండియా 5 వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులో తిలక్ వర్మ, నమన్ ధీర్ ఉన్నారు. తిలక్ వర్మ నెమ్మదిగా ఆడుతూ వికెట్లు పడకుండా కాపాడాడు. నమన్ ధీర్ మాత్రం తనదైన దూకుడు శైలిలో ఆడుతూ జట్టు స్కోరును పరుగులెత్తించాడు. అయితే 14.5వ ఓవర్లో జట్టు స్కోరు 113 ఉన్నప్పుడు నమన్‌ధీర్ కూడా ఔటయ్యాడు. 31 పరుగులు చేసిన నమన్ ధీర్ మిచెల్ శాంట్నర్ బౌలింగ్లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో నితీష్‌కుమార్ రెడ్డి బ్యాటింగ్‌కు దిగాడు. ఈ దశలో భారత జట్టు విజయానికి 30 బంతుల్లో 68 పరుగులు అవసరం. ఇప్పుడు క్రీజులో తిలక్ వర్మ, నితీష్‌రెడ్డి ఉన్నారు. ఇద్దరు తెలుగువాళ్లు భారత జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. మొదట నితీష్‌రెడ్డి దూకుడుగా ఆడాడు. ఆ తర్వాత తిలక్ కూడా దూకుడు పెంచుతూ లక్ష్య చేధనకు కృషి చేశారు. తిలక్ వర్మ 25 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. చివరి ఓవర్లో భారత జట్టు విజయానికి 11 పరుగులు అవసరం. అయితే ఒక బంతి మిగిలి ఉండగానే భారత జట్టు 181 పరుగుల విజయ లక్ష్యాన్ని చేధించింది. తిలక్ వర్మ 26 బంతుల్లో 51 పరుగులు, నితీష్ రెడ్డి 13 బంతుల్లో 26 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించారు. చివరి ఓవర్ వరకు మ్యాచ్ ఉత్కంఠగా సాగడంతో క్రికెట్ అభిమానులకు అసలైన మజా అందించింది.

## ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్‌గా కీరన్ పొలార్డ్




ముంబై: ముంబై ఇండియన్స్ టీ20 జట్టుకు హెడ్ కోచ్‌గా కీరన్ పొలార్డ్ నియమితుడయ్యాడు. ఐపీఎల్ 2027 సీజన్ నుంచి వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ ఆ బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. గతంలో ప్లేయర్‌గా, బ్యాటింగ్ కోచ్‌గా ముంబై ఇండియన్స్‌కు పొలార్డ్ సేవలు అందించాడు. ఇక నుంచి అతను ప్రధాన కోచ్‌గా విధులు చేపట్టనున్నాడు. హెడ్ కోచ్ బాధ్యతల నుంచి మహేల జయవర్దనే తప్పుకోవడంతో.. అతని స్థానంలో పొలార్డ్‌కు పదోన్నతి కల్పించారు. ప్లేయర్ నుంచి కోచ్ స్థాయికి పొలార్డ్ ఎదిగినట్టు ముంబై జట్టు తన ప్రకటనలో పేర్కొంది. 2009-2010 సీజను నుంచి 2022 సీజను వరకు అతను ముంబై జట్టులో ప్లేయర్‌గా కొనసాగాడు. ఐపీఎల్‌లో ముంబై తరపున 189 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్ .. వాటిల్లో 147.32 స్ట్రయిక్ రేట్‌తో 3412 రన్స్ చేశాడు. అతని బ్యాటింగ్ యావరేజ్ 28.67. అతని ఖాతాలో 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లో 69 వికెట్లు తీసుకున్నాడు. కెరీర్ బెస్ట్ 4-44గా ఉంది.

## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో సింధు



భారత స్టార్ షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం గంటకు పైగా ఉత్కంఠభరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో జపాన్ క్రీడాకారిణి హినా అకేచిపై 21-10, 20-22, 21-16 తేడాతో సింధు ఘన విజయం సాధించింది. ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ నెం.1 క్రీడాకారిణి ఆన్ సే యంగ్‌తో సింధు తలపడనుంది. సింధు ఈ ఏడాది సూపర్ 750 టోర్నీల్లో ఫైనల్‌కు చేరడం ఇది రెండోసారి. జులైలో జరిగిన జపాన్ ఓపెన్ సూపర్ 750 టైటిల్ విజేతగా నిలిచి, ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్‌గా ఆమె రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.




## తిలక్ వర్మ సరికొత్త వరల్డ్ రికార్డు

భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో ఓ అరుదైన ఘనత అందుకున్నాడు. అయితే ఈ రికార్డు బ్యాటింగ్‌లో కాదు.. ఫీల్డింగ్ కావడం విశేషం. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ఆటగాడిగా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. మ్యాచ్ ఆరంభంలోనే న్యూజిలాండ్ బ్యాటర్లు టిమ్ సీఫర్ట్, డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌లను తిలక్ అందుకున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో సీఫర్ట్‌ను, భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో మిచెల్‌ను పెవిలియన్‌కు పంపడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ రెండు క్యాచ్‌లతో ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తిలక్ ఖాతాలో మొత్తం 26 క్యాచ్‌లు చేరాయి. దీంతో ఇండోనేషియా ఆటగాడు డానిల్సన్ హోవే పేరిట ఉన్న 25 క్యాచ్‌ల రికార్డును తిలక్ అధిగమించాడు.

## ఫ్యామిలీ కోసమే రీ ఎంట్రీ

### భువీ జెర్సీ నంబర్ వెనుక ఆసక్తికరమైన కథ




భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. నాలుగేళ్ల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. న్యూజిలాండ్ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చిన భువీ.. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఆ వీడియోను బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. తన రీఎంట్రీకి ఫ్యామిలీ కూడా ఓ కారణమని.. వాళ్లకి క్రెడిట్ ఇవ్వాల్సిందేనని వెల్లడించాడు. గతంలో భువీ జెర్సీ నెంబరు 15గా ఉండేది.. తాజాగా 78 నెంబరు జెర్సీ తీసుకున్నాడు. దీని వెనుక ఉన్న కారణాన్ని కూడా వెల్లడించాడు. 'నా జెర్సీ నంబర్ 78 తీసుకోవడం వెనుక ఓ లాజిక్ ఉంది. అంకెల మొత్తం ఆరు రావాలని అనుకున్నా. 15 సహా కొన్ని నంబర్లను ప్రయత్నించా. కానీ వాటిని ఇతర ఆటగాళ్లు తీసుకున్నారు. చివరకు ఆరు వచ్చే నెంబరు ఇదొక్కటే మిగిలింది. అందుకే దాన్ని ఎంచుకున్నా. పైగా గతంలో 15 నెంబరు జెర్సీ నాకు అలవాటైంది. ఇప్పుడు ఈ అంకెల మొత్తం కలిపితే కూడా 6 వస్తుంది. మొదట్లో నా జెర్సీపై కుమార్ అనే పేరు కూడా ఉండేది కాదు. ఇది నా జెర్సీ అని, దీన్ని నేను ధరించబోతున్నానని అర్థం చేసుకోవడానికి కొంత సమయం పట్టింది' అని భువీ గుర్తు చేసుకున్నాడు.

**నాకు పెద్దగా అంచనాలు లేవు**

'టీమిండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎప్పుడూ గర్వకారణమే. ఈ రీఎంట్రీ వెనుక నా ఫ్యామిలీ మద్దతు ఉంది. అయితే దీని గురించి మేం ఒక్క రోజు కూడా మాట్లాడుకోలేదంటే నమ్ముతారా! ఈ పునరాగమనంలో నా ఆటతీరుపై నేనేమీ పెద్దగా అంచనాలు పెట్టుకోవడం లేదు. ఎలా రాసిపెట్టి ఉంటే అలానే జరుగుతుంది. గడిచిన నాలుగేళ్లుగా నా వంతుగా పని బాధ్యతలను నిర్వర్తిస్తూనే వచ్చా. భవిష్యత్తు గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. అందుకే ఇప్పుడు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఫ్రీగా ఉన్నా. ఐపీఎల్ నన్ను ఎంతగానో మార్చింది' అని భువీ వెల్లడించాడు.

### భారత సంతతి బాలిక శివానందన్‌కు

# ఇంటర్నేషనల్ మాస్టర్ హోదా



చెస్‌లో భారత సంతతి బ్రిటన్ బాలిక బోధన శివానందన్ (11) చరిత్ర సృష్టించింది. ఇంటర్నేషనల్ మాస్టర్ (IM) హోదాను దక్కించుకున్న అతి పిన్నవయస్కురాలైన అమ్మాయిగా రికార్డు సృష్టించింది. కేవలం 11 ఏళ్ల 7 నెలల 16 రోజుల వయసులోనే ఈ ఘనత సాధించింది. గతంలో ఈ రికార్డు చెస్ దిగ్గజం జుడిత్ పోల్గర్ పేరిట ఉండేది. 1988లో జుడిత్ పోల్గర్ ఈ అరుదైన ఘనత సాధించగా... దాదాపు 60 ఏళ్ల తర్వాత తాజాగా బోధన బద్దలుకొట్టింది. నెల క్రితం అతి పిన్న వయసులో ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ (WGM) ఘనత సాధించిన బోధన.. తాజాగా ఐఎం సాధించడం ద్వారా మరో మైలురాయిని అందుకుంది.

మొత్తం చెస్ చరిత్రలో (మహిళలు, పురుషులు కలిపి) ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్ సాధించిన అతి పిన్న వయస్కుల్లో ఈ భారతీయ-బ్రిటన్ అమ్మాయి ఏడో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో బోధన.. భారత స్టార్ ప్లేయర్ గుకేశ్ (9వ స్థానం) రికార్డును కూడా వెనక్కి నెట్టింది. లండన్‌లోని హారోలో పెరిగిన బోధన.. పాఠశాల విద్యతో పాటు చెస్‌ను సమన్వయం చేసుకుంటూ ఈ అద్భుత విజయాన్ని సాధించడం విశేషం.

బోధన తల్లిదండ్రులు తమిళనాడులోని తిరుచ్చి జిల్లాకు చెందిన వారు. ఉపాధి నిమిత్తం 2007లో యూకేకి వలస వెళ్లగా.. లండన్‌లో జన్మించిన బోధన ఐదేళ్ల వయసులోనే చెస్ బోర్డుతో పరిచయం ఏర్పరచుకుంది. ఆ తర్వాత క్రమంగా ఆటపై మక్కువ పెంచుకుని అంచెలంచెలుగా ఎదిగింది. తన అతితక్కువ కెరీర్‌లో ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్, ఉమెన్ ఫైడ్ మాస్టర్ వంటి రికార్డులతో పాటు గ్రాండ్ మాస్టర్‌ను ఓడించిన అతి పిన్న వయస్కురాలిగానూ ఆమె గుర్తింపు తెచ్చుకుంది. రాబోయే రోజుల్లో తాను గ్రాండ్‌మాస్టర్ టైటిల్ కూడా సాధిస్తానని బోధన ధీమా వ్యక్తం చేసింది. ఈ చిన్నారి విజయాలపై క్రీడా ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

చైతన్య రథం సినిమా

ఆదివారం 25 అక్టోబర్ 2026 X

# ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

## ‘సలార్ 2’ షూటింగ్ గురించి ప్రశాంత్ నీల్ ఏమన్నారంటే...





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు వరుస సినిమా అప్‌డేట్స్ అందాయి. ‘కల్కి’ సీక్వెల్ నుంచి ‘ఫౌజీ’ వరకు పలు చిత్రాల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. తాజాగా ప్రభాస్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రానున్న ‘సలార్ 2’ గురించి కూడా ఓ కీలక అప్‌డేట్ వచ్చినట్లు సమాచారం. ఈ సినిమా కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఈ వార్త ఆసక్తి పెంచుతోంది.‘418’ సినిమా ప్రమోషన్ సందర్భంగా ప్రభాస్, ప్రశాంత్ నీల్ కలుసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రభాస్‌కు ప్రశాంత్ నీల్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య జరిగిన సరదా సంభాషణ అభిమానులను ఆకట్టుకుంటోంది.

‘418’ సినిమా పూర్తిగా హారర్ కథాంశంతో తెరకెక్కుతోందా అని ప్రభాస్ ప్రశ్నించగా ప్రశాంత్ నీల్ సరదాగా స్పందించారు. “అవునన్నా.. దీన్ని కూడా ‘రాధేశ్యామ్’లా తీస్తే బాగోదు కదన్నా” అంటూ చమత్కరించారు. దీనికి ప్రభాస్ నవ్వుతూ స్పందిస్తూ.. “పంచ్ వేశావా.. ‘సలార్ 2’ షూటింగ్‌లో నీ సంగతి చెబుతా” అని అన్నారు. ఈ సరదా సంభాషణలోనే ప్రభాస్ అసలు విషయాన్ని ప్రస్తావించారు. “సలార్ 2 ఎప్పుడు? అదే నువ్వు ఇచ్చే బర్త్‌డే గిఫ్ట్” అంటూ ప్రశాంత్ నీల్‌ను అడిగారు. దీనికి ఆయన జూన్‌లో సినిమా షూటింగ్ ప్రారంభించే విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న ‘డ్రాగన్’ చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత ప్రభాస్‌తో చేయనున్న ‘సలార్ 2’పై దృష్టి పెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. జూన్‌లో షూటింగ్ ప్రారంభమైతే ప్రభాస్ అభిమానులకు ఇది నిజంగానే ప్రత్యేకమైన కానుక కానుంది. షూటింగ్ ప్రారంభ తేదీ, షెడ్యూల్ వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడితేనే పూర్తి స్పష్టత వస్తుంది. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం... వచ్చే ఏడాది జూన్ చివర్లో చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశంపై చర్చ జరుగుతోంది.




# నిఖిల్ ‘స్వయంభూ’ మరింత ఆలస్యం!

యువ నటుడు నిఖిల్ కెరీర్‌లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘స్వయంభూ’. ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం నిఖిల్ తన శారీరక రూపాన్ని పూర్తిగా మార్చుకోవడంతో పాటు ప్రత్యేక శిక్షణ తీసుకుని పాత్రకు తగిన మేకోవర్‌పై భారీగా సమయం కేటాయించారు. అత్యున్నత ప్రమాణాలతో, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ సుమారు 150 రోజుల పాటు సాగింది. అయితే రెండేళ్ల క్రితమే షూటింగ్ పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రేక్షకుల ముందుకు రాకపోవడం సినీ వర్గాల్లోనూ, అభిమానులలోనూ చర్చనీయాంశంగా మారింది.

వాస్తవానికి ‘స్వయంభూ’ విడుదలకు సంబంధించి గతంలో పలు తేదీలను పరిశీలించినప్పటికీ వివిధ కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. ఈ చిత్రానికి అత్యంత కీలకమైన విజువల్ ఎఫెక్ట్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తికాకపోవడమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. భారీ విజువల్స్‌తో కూడిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ క్వాలిటీతో ప్రేక్షకులకు అందించాలనే పట్టుదలతో మేకర్స్ ఉన్నారు.

# మళ్లీ థియేటర్లలోకి ‘కొబ్బరి మట్ట’




బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు కథా నాయకుడిగా నటించిన కామెడీ చిత్రం ‘కొబ్బరి మట్ట’ మరోసారి ప్రేక్షకులను నవ్వించేందుకు సిద్ధమవుతోంది. పేరడీ కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమాను థియేటర్లలో తిరిగి విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. తాజాగా రీ రిలీజ్ తేదీని కూడా ప్రకటించింది. 2019 ఆగస్టు 10న థియేటర్లలో విడుదలైన ‘కొబ్బరి మట్ట’ ప్రేక్షకులను నవ్వించడంతో పాటు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌ను నవంబరు 14న మరోసారి థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ఈ వార్తతో సంపూర్ణేష్ బాబు అభిమానులు, కామెడీ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.




# ‘ది ప్యారడైజ్’ సంచలనం

## ఓటీటీలో 48 గంటల్లోనే రికార్డు స్థాయి వ్యూస్

నేచురల్ స్టార్ నాని కథా నాయకుడిగా నటించిన ‘ది ప్యారడైజ్’ సినిమా ఓటీటీలో దూసుకుపోతోంది. థియేటర్లలో మిశ్రమ స్పందన అందుకున్న ఈ చిత్రం, డిజిటల్ వేదికపై మాత్రం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తర్వాత ఈ సినిమా భారీ స్థాయిలో వ్యూస్ సొంతం చేసుకుంది. విడుదలైన కొద్ది సమయంలోనే నెం.1 స్థానాన్ని అందుకుని మరో రికార్డు సృష్టించినట్లు చిత్ర వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ‘ది ప్యారడైజ్’ ఓటీటీలోకి వచ్చిన 48 గంటల్లోనే విశేషమైన ఆదరణ పొందింది. నెట్‌ఫ్లిక్స్‌లో వేగంగా తొలి వన్ స్థానానికి చేరుకున్న చిత్రంగా నిలిచింది. అంతే కాకుండా ఈ వేదికపై భారతీయ సినిమాలకు సంబంధించి ఒకే రోజులో అత్యధిక వ్యూస్ సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.

# సైనికుడిగా గోపీచంద్ పవర్‌ఫుల్ లుక్



మాచో స్టార్ గోపీచంద్ ప్రస్తుతం ‘సింగ’ అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంతో ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వి.వెంకట్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. షూటింగ్ 50 శాతం పూర్తయినట్లు చిత్ర బృందం వెల్లడించింది. దీంతో ఈ ప్రాజెక్టుపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో గోపీచంద్ సైనికుడి పాత్రలో కనిపిస్తూ పవర్‌ఫుల్ లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. ఆయన పాత్రలోని ఎమోషన్, యాక్షన్ నేపథ్యం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ చిత్రంలో గోపీచంద్ పాత్ర ఎలా ఉండబోతోంది? కథలో ఎలాంటి మలుపులు ఉంటాయి? అనే విషయాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాతో అనార్కలి నాజర్ టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు, ఆసక్తికరమైన కథాంశం, భావోద్వేగాలతో కూడిన నాటకీయ అంశాలతో ప్రేక్షకులకు మంచి థియేట్రికల్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా చిత్ర బృందం పనిచేస్తోంది.



# కామెంట్ చేసే హక్కు వాళ్లకు ఎవరిచ్చారు: కృతి సనన్

బాలీవుడ్‌లో మహిళలపై జరుగుతున్న ట్రోలింగ్, లింగ వివక్షపై ప్రముఖ నటి కృతి సనన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరీనాకపూర్ ఖాన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ‘వాట్ విమెన్ వాంట్’ షోలో పాల్గొన్న ఆమె... తన దుస్తులపై జరిగిన అనవసర రాద్ధాంతం గురించి ఓపెన్‌గా మాట్లాడారు. ఇటీవల ఒక ప్రకటనలో తాను ధరించిన డ్రెస్ జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడం, ఏకంగా ప్రైమ్‌టైమ్ న్యూస్ డిబేట్లు జరగడం తనను తీవ్రంగా షాక్‌కు గురిచేసిందని కృతి తెలిపారు. సాధారణంగా ఇలాంటి విమర్శలను తాను పట్టించుకోనప్పటికీ, మహిళలను చిన్న విషయాలకే టార్గెట్ చేయడం పెరిగిపోవడంతో స్పందించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలనేది పూర్తిగా వారి వ్యక్తిగత స్వేచ్ఛ అని, ఇతరులకు ఆ హక్కు ఎవరిచ్చారని కృతి నిలదీశారు. లావుగా ఉన్నా, సన్నగా ఉన్నా, కాస్త బరువు పెరిగినా బాడీ షేమింగ్ చేయడం, అనవసరమైన కామెంట్లు విసరడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా నెగెటివిటీని తట్టుకోలేక కామెంట్ సెక్షన్ ఆఫ్ చేసేయమని సోదరి సలహా ఇచ్చినా, ఎవరికీ భయపడి తాను వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. కృతి ధైర్యవంతమైన వ్యాపార వైఖరిని కరీనాకపూర్ ఖాన్ పూర్తిగా సమర్థించారు. చిన్నపాటి శారీరక మార్పులకు కూడా జనం ముందు వివరణ ఇచ్చుకోవాల్సిన దుస్థితి నేడు నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తూ, కృతి స్పందించిన తీరు ఎంతో అభినందనీయమని ప్రశంసించారు.

# మరోసారి వాయిదా పడిన ‘ఇట్లు అర్జున’



కింగ్ నాగార్జున సమర్పణలో అనీష్, అనశ్వర రాజన్ జంటగా నటిస్తున్న ‘ఇట్లు అర్జున’ సినిమా మరోసారి వాయిదా పడింది. అక్టోబర్ 30న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని కొన్ని కారణాలతో వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కొత్త విడుదల తేదీని త్వరలో వెల్లడించనున్నారు. మహేష్ ఉప్పాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.